నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 06, ఫిబ్రవరి 2026 16 పేజీలు






# ప్రభుత్వ వైద్యులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

2లో...






# అతివలదే.. అగ్రస్థానం

2 లో..

**పురపోరు సీట్లు, ఓట్లలో మహిళలే అధికం**

**మహిళలకు పెరిగిన ప్రాధాన్యత**

**పోటీలో నిలిచిన విద్యావంతులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : నేటి సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు పలు రంగాలలో పోటీపడుతున్నారు. విద్యా రంగంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో పురుషుల కంటే ముందు స్థానంలోనే మహిళలు ఉన్నారు. రాజకీయరంగం విషయానికొస్తే మహిళలు దూసుకెళ్తున్నారు. 33!! రిజర్వేషన్లు మహిళలకు ఇచ్చిన నేపథ్యంలో ఎన్నికలలో పోటీ చేసి అగ్రస్థానంలో నిలుస్తున్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు చైతన్యవంతులుగా, విద్యావంతులుగా తయారై వివిధ రంగాలలో అగ్రభాగాన నిలిచారు.

తామేమి తక్కువ కాదనే విషయాన్ని వివిధ రంగాల్లో రాణిస్తూ నిరూపిస్తున్నారు. ప్రస్తుతము జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా మహిళలు ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తూ అగ్రస్థానంలో నిలిచారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో మొత్తం ఓటర్లు 6,68,437 మంది ఉన్నారు. పురుషులు 3,23,647 మంది

# యాదాద్రిపై.. పులి పంజా!



**జాడలు సరే.. పులేది**

**మహారాష్ట్ర నుంచి యాదాద్రి జిల్లాలోకి..**

**జనవాసాల్లోకి వస్తే పెను ప్రమాదం!**

**రాత్రింబవళ్ళు గాలింపు..**

**అయినా ఆచూకీ లేని పరిస్థితి**

**రాత్రి బయటకు రావాలంటే గుండెల్లో దడ**

**హై అలర్ట్‌లో యాదాద్రి జిల్లా**

**పులి కదలికలపై నిఘా పెంచిన అటవీశాఖ**

**ఎక్కడ ఉంది పులి?ప్రజల్లో ఉత్కంఠ..**

**అధికారుల్లో టెన్షన్..**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో పులి సంచారం ఉత్కంఠను రేపుతోంది. మహారాష్ట్ర అటవీ ప్రాంతాల

2 లో..



# పుర పోరులో...... నువ్వా....? నేనా....?

**నేరేడుచర్లలో చైర్మన్ పీఠం చేజిక్కేనా...... కారెక్కేనా.....**

**అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఉత్కంఠ పోరు**

**కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్సై... అంటే.... సై**

నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త నేరేడుచర్ల మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీల మధ్య




2 లో..

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

2 వ పురపాలక సంఘం సాధారణ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తిరుమలగిరి ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహాతో కలిసి బిఎల్ఓ, ఆర్ ఓ, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, జోనల్ ఆఫీసర్ లతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు



2వ పేజీలో..

# అతివలే అగ్రస్థానం

## మొదటి పేజీ తరువాయి..

ఉండగా మహిళలు 3,44,661 మంది ఉన్నారు. 129 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు. ఓటర్లలో కూడా అతివలే ముందు వరుసలో ఉండగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీచేసే వారిలో మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఎక్కువ శాతం మంది చదువుకున్నవారు పోటీ చేస్తున్నారు. నిరక్షరాస్యుల సంఖ్య తక్కువగానే ఉంది. చదువుకున్న వారిలో పోస్ట్ గ్రాడ్యుయేట్స్, గ్రాడ్యుయేట్స్, అండర్ గ్రాడ్యుయేట్స్ కూడా ఉన్నారు. నల్లగొండ కార్పొరేషన్ మేయర్ స్థానం మహిళకు రిజర్వేషన్ చేశారు. 17 మున్సిపాలిటీలలో 9 మున్సిపాలిటీల చైర్ పర్సన్ స్థానాలు మహిళలకు రిజర్వేషన్ అయ్యాయి. వార్డుల విషయానికొస్తే 50!! పైచిలుకు మహిళలు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 162 వార్డులు సూర్యాపేట జిల్లాలో 141 వార్డులలో అభ్యర్థులు పోటీలో నిలిచారు. రెండు జిల్లాల్లో 303 వార్డులు ఉండగా పోటీ చేసే వారిలో మహిళలు ఎక్కువ ఉన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ 1952లో ఏర్పాటు అయింది. 9సార్లు ఎన్నికలు జరిగాయి. పదోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంతకుము ందు సూర్యాపేట మున్సిపాలిటీలో ఇద్దరు మహిళలు చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. 2014లో గండూరి ప్రవళిక, 2020లో పెరుమాళ్ళ అన్నపూర్ణ చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. 1951 లో నల్లగొండ మున్సిపాలిటీగా ఏర్పడింది. 1953లో మొదటిసారిగా ఎన్నికలు జరిగినప్పటి నుంచి 2014 వరకు పురుషులే చైర్మన్లుగా ఎన్నికయ్యారు. 2014లో నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ మహిళకు అవకాశం దొరికింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గం నుంచి బొడ్డుపల్లి లక్ష్మి చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈసారి నల్లగొండ మేయర్ స్థానం మహిళకు రిజర్వేషన్ చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ 1984లో ఏర్పడింది. 1987లో మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. 2014లో చైర్పర్సన్ గా తిరునగరి నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో మహిళ చైర్పర్సన్ గా ఎన్నిక కానుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ మేయర్ స్థానంతో పాటు కోదాడ, భువనగిరి, దేవరకొండ, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, మిర్యాలగూడ, చిట్యాల మున్సిపాలిటీలలో మహిళా చైర్ పర్సన్ లు ఎన్నిక కానున్నారు. భువనగిరి మున్సిపాలిటీ 1930లో ఏర్పడింది. 1952 నుంచి జరిగిన ఎన్నికలను పరిగణలోకి తీసుకుంటే 13 సార్లు ఎన్నికలు జరిగాయి. ముగ్గురు మహిళలు చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. 2005, 2014, 2018 లో జరిగిన ఎన్నికలలో మహిళలే మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో కూడా మహిళ చైర్పర్సన్గా ఎన్నిక కానుంది. మహిళలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోలింగ్ అధికారుల విధులకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేశారు. పోలింగ్ సామాగ్రి స్వీకరించడం, నిర్వహించడం, కౌంటింగ్ అనంతరం సామాగ్రి అప్పగించడం పనులు పిఓలు, ఏపీవోలు, ఓ పి ఓ లు చూసుకోవాల్సి ఉంటుంది. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఆర్వో ల ద్వారా పోలింగ్ సామాగ్రి స్వీకరిస్తారు. పోలింగ్ సామాగ్రి తీసుకొని కేంద్రాలకు వెళ్లిన తర్వాత కేంద్రాలను పరిశీలించాలి. పోలింగ్ ఏజెంట్లకు ఎంట్రీ పాసులు ఇవ్వాలి. బ్యాలెట్ పేపర్ వెనక వైపు ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి డిస్టింగు విషింగ్ స్టాంపు వేయాలి. బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, ఓటర్ల జాబితాల నాలుగు కాపీలు, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, పేపర్ సీల్, ఇండలబుల్ ఇంకు పోటీ చేయు అభ్యర్థులు మరి ఎన్నికల ఏజెంట్ల నమ్మున సంతకాలు మెటల్సీల్ యారో క్రాస్ మార్క్ రబ్బర్ స్టాంప్ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన డస్టింగ్ విషింగ్ మార్కు రబ్బర్ స్టాంప్ స్టేషనరీ సామాగ్రి స్వీకరించాల్సి ఉంటుంది. పిఓ, ఏపీవో, ఓపిఓలు 6 గంటలకే పోలింగ్ కేంద్రాల్లో సిద్ధంగా ఉండాలి. ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ పెట్టెలు తెరిచి అందులో ఏమీ లేవని నిర్ధారణ చేసుకున్న తర్వాత వారి ముందే పెట్టెలకు సీల్ చేయాలి. గ్రీన్ పేపర్ సీల్ పై ఏజెంట్లు సంతకాలు పిఓ సంతకం చేయాలి. పి ఓ డిక్లరేషన్ చదివి వినిపించి పోలింగ్‌ను ప్రారంభించాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచింది. సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేసి నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరు కూడా ప్రచారం చేయకుండా పెట్రోలింగ్ నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల ఎస్పీల ఆధ్వర్యంలో గట్టి నిఘా ఉంచారు. ప్రచార పర్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు విషాదాలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ప్రచారానికి మరో నాలుగు రోజులు సమయం ఉండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇంటింటికి వెళ్తూ ఓటర్లను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

# పుర పోరులో...... నువ్వా.....? నేనా....?

## మొదటి పేజీ తరువాయి..

ఉత్కంఠ పోరు నెలకొంది, నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయతీ నుండి 2018 సంవత్సరంలో మున్సిపాలిటీగా ఏర్పడింది, 15 వార్డులకు గాను మహిళల ఓటర్లు 7116, పురుషులు 6629, ఇతరులు ఒక్క ఓటుతో మొత్తం 13746 ఓటర్లు ఉన్నారు, 2020 సంవత్సరం జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో బి ఆర్ఎస్ 15 స్థానాలలో, కాంగ్రెస్, సిపిఐఎం, తెలుగుదేశం పార్టీ కూటమి15 స్థానాలలో, బిజెపి 13 స్థానాలలో పోటీ చేయగాఅప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ 7 స్థానాలలో గెలుపొందింది, కాంగ్రెస్ కూటమి 8 స్థానాలలోవిజయం సాధించగ ఎస్ సి జనరల్ చైర్మన్ పీఠాన్ని కో ఆప్షన్ ఓట్లతో బి ఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది, ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్పార్టీ 15స్థానాలలో, బిఆర్ఎస్14 స్థానాలలో, జనసేన పార్టీ బి ఆర్ఎస్ మద్దతుతో ఒక స్థానం, బిజెపి 15 స్థానాలలో, సిపిఐ ఎం రెండు స్థానాల లో పోటీ చేస్తూ మిగిలిన స్థానాల్లో బి ఆర్ఎస్ పార్టీకి మద్దతునిస్తుంది, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, రాష్ట్ర మంత్రివర్గంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులతో విజయం సాధిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తూ ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల గెలుపు కోసం దశ దిశ నిర్దేశాలు సూచిస్తూ 15 వార్డులు గెలుపొందాలని కాంగ్రెస్ శ్రేణులను ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తున్నారు, ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రేగట్టే మల్లికార్జున రెడ్డిల సలహాలు సూచనలతో ప్రభుత్వ వైఫల్యాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు, అంతేకాకుండా బి ఆర్ఎస్ తో పాటు జనసేన సిపిఐఎంలు తమకు మద్దతు ప్రకటించి ఎన్నికల బరిలో ఉండటం వలన రెండవసారి కూడా చైర్మన్ పీఠం దక్కించుకుంటామని బి ఆర్ఎస్ శ్రేణులు ఆశాభావంతో ఉన్నారు, నియోజకవర్గానికి బలమైన నాయకుడు లేకపోవడంతో స్థానిక నాయకుల పైనే ఆధారపడుతూ ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ గెలుపు కోసం తీవ్రంగా పోరాటం చేస్తున్నారు, ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో 15 వార్డులలో పోటీ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూతమ బలాన్ని నిరూపించుకోవాలని అన్ని వార్డులలో అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు, నామినేషన్ల ఉపసంహరణ పూర్తయి గుర్తులు కేటాయించడంతో అన్ని పార్టీల అభ్యర్థులు వార్డుల్లో ప్రచారాన్ని ఉధృతం చేశాయి, ఆయా వార్డుల్లో గెలుపోటములపై ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి, చైర్మన్ పీఠంపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు

# యాదాద్రిపై పులి పంజా!

## మొదటి పేజీ తరువాయి..

నుంచి జిల్లాలోకి ప్రవేశించిన పులి పలు గ్రామాల పరిసరాల్లో పాదముద్రలు వదిలి మాయమవుతోంది. పులిని ప్రత్యక్షంగా గుర్తించలేకపోవడంతో ప్రజల్లో భయం పెరుగుతోంది. సేకరించిన పాదముద్రల ఆధారంగా జిల్లాలో సంచరిస్తున్నది మగ పులి అని అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. పులి కదలికలు అటవీశాఖ అంచనాలను తారుమారు చేస్తుండటంతో, ఆచూకీ గుర్తించడం సవాలుగా మారింది. పులి జనవాసాల్లోకి వస్తే పెను ప్రమాదం తప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలక మార్గాలు, అటవీ అంచుల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేసి, రాత్రి వేళ థర్మల్ డ్రోన్లతో గాలింపు చేపడుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు పులి కెమెరాకు చిక్కలేదు. పులి సంచారం వార్తలతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది. పొలాలకు వెళ్లాలంటే గుబులు, రాత్రి వేళ బయటకు రావాలంటే గుండెల్లో దడతో ప్రజలు అప్రమత్తంగా ఉంటున్నారు. పశువుల కాపాడుకే సైతం భయపడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. గ్రామస్తులు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, పులి జాడలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. జిల్లా యంత్రాంగం హై అలర్ట్‌లో ఉండగా, పులి ఎక్కడ ఉంది? అనే ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదు. అంచనాలను తారుమారు చేస్తున్న సంచారం...పులి కదలికలు అటవీశాఖ అంచనాలను సైతం తలకిందులు చేస్తున్నాయి. ఒక ప్రాంతంలో పులి జాడలు లభించిన కొద్ది గంటల్లోనే మరో మండల పరిధిలో కొత్త పాదముద్రలు కనిపించడం అధికారులను సైతం అయోమయానికి గురి చేస్తోంది. ఈ కారణంగా పులి నిర్దిష్ట మార్గాన్ని గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కెమెరా ట్రాప్‌లు, థర్మల్ డ్రోన్లతో గాలింపు..పులి ఆచూకీ కోసం కీలక మార్గాలు, నీటి వనరులు, అటవీ అంచుల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళ పులి కదలికలను గుర్తించేందుకు థర్మల్ డ్రోన్లను వినియోగిస్తూ గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక బృందాలు రాత్రింబవళ్ళు గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు పులి కెమెరాకు చిక్కకపోవడం ఆందోళన కలిగిస్తోంది. జనవాసాల్లోకి వస్తే పెను ప్రమాదం... పులి జనవాసాల్లోకి ప్రవేశిస్తే పెను ప్రమాదం తప్పదని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పశువులపై దాడి చేసే అవకాశముందని, ఆపై మనుషులపై దాడికి దారితీయవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల పరిసరాల్లో అప్రమత్తత చర్యలు పెంచారు. పల్లెల్లో భయం.. పొలాలకు వెళ్లాలంటే గుబులు...పులి సంచారం వార్తలతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది. రాత్రి వేళ బయటకు రావాలంటే గుండెల్లో దడ, పొలాలకు వెళ్లాలంటే గుబులు పట్టిపీడిస్తోంది. పశువులను బయట కట్టేందుకు గ్రామస్తులు వెనుకాడుతున్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపడం మానేశారు. గ్రామస్తులకు అటవీశాఖ హెచ్చరికలు...గ్రామస్తులు ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని, రాత్రి వేళ అనవసరంగా బయట తిరగవద్దని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. పులి జాడలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరుతున్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం హై అలర్ట్‌లో ఉండగా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎక్కడ ఉంది పులి?....పులి ఎటు వైపు కదులుతోంది? జనవాసాల్లోకి వస్తుందా? లేక మళ్లీ అడవుల వైపు మళ్లిందా? అనే ప్రశ్నలకు ఇంకా సమాధానం దొరకలేదు. పులి ఆచూకీ లభించేవరకు యాదాద్రి జిల్లాలో ప్రజల్లో ఉత్కంఠ, అధికారుల్లో టెన్షన్ కొనసాగుతోంది.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## మొదటి పేజీ తరువాయి..

అభ్యర్థులకు అవగాహన మరియు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించు ప్రతి అధికారి ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటిస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలతో మానిటరింగ్ ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ స్టేషన్లో వికలాంగులు, వయో వృద్ధులు, నడవలేని వారికి వీల్ చైర్ ఏర్పాటు చేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో వెలుతురు సరిగా ఉండే విధంగా లైట్ ఏర్పాటు చేసుకోవాలని, పోలింగ్ ప్రదేశంలో 100 మీటర్ల డిస్టెన్స్ పాటించాలని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు వివరించాలని అన్నారు అనంతరం తిరుమలగిరిలో పోలింగ్ స్టేషనులను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తహసిల్దార్ హరికృష్ణ సంపత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు సమన్వయంతో పనిచేయాలి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 5**

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగుల సమస్యలను గుర్తించి వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఉద్దేశించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల అధిపతులతో సమన్వయ సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నల్గొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసేందుకు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా నే గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మూడు ప్రధాన విభాగాల అధిపతులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల ద్వారా డాక్టర్లు అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, అయితే ఇంకా బాధ్యతతో చేయడం ద్వారా ఇంకా మంచి సేవలు అందించవచ్చని అన్నారు . వైద్యులకు ఎదురయ్యే సవాళ్లను గుర్తించి వాటిని ఎలా పరిష్కరించాలో ఆలోచించాలన్నారు. ఇందుకుగాను ఇలాంటి సమన్వయ సమావేశాలు బాగా ఉపయోగపడతాయని తెలిపారు. మెరుగైన సేవలు అందించడానికి గాను ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను భర్తీ చేయడం, సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవడం, తద్వారా, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మెలిగే పద్ధతి, బాధ్యత ఇవన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు ఇంకా నమ్మకాన్ని పెంచుతాయన్నారు. ప్రభుత్వ వైద్యులు నూటికి నూరు శాతం అంకితభావంతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించవచ్చని, ముఖ్యంగా ప్రాథమిక వైద్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల వైద్యులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తే ఉత్తమ సేవలు అందించవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల నుండి ప్రోటోకాల్ ప్రకారమే రిఫరల్ కేసులను పంపించాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాథ్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, నల్గొండ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జె .సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన సూపరింటెండెంట్ నేత నరసింహారావు, సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశాని ఉమ్మడి నల్గొండ జిల్లా పిహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల అధిపతులు హాజరయ్యారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**నల్గొండ ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ పర్యావరణ వేత్త సురేష్ గుప్త అన్నారు. నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎకో క్లబ్, వృక్షశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం తల్లి చెట్టు పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ గుప్త మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ అంటే కేవలం మొక్కలు పెంచడమనే దురభిప్రాయమున్నదని కానీ మొక్కలు పెంచడంతోపాటు మన జీవన విధానం కూడా పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉన్నపుడే అది పర్యావరణ పరిరక్షణగా పిలవబడుతుందని అన్నారు. నిత్యజీవితంలో అన్ని ప్లాస్టిక్ వస్తువులే వాడుతూ పర్యావరణాన్ని రక్షించాలని నినదించినంత మాత్రాన అది పర్యావరణ పరిరక్షణ కాబోదని అన్నారు. ఆహార పదార్థాలు, ధరించే బట్టలు, నివసించే గృహాలు అన్నీ పర్యావరణాన్ని రక్షించే విధంగా ఉండాలని, విద్యార్థులు ఆ మేరకు ప్రజలను ఎడ్యూకెట్ చేయాలని పిలుపునిచ్చారు. చెట్టులేకపోతె మనిషి మనుగడ లేదని అన్నారు. చెట్టును మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. కళాశాల విద్య కమీషనర్ ఆదేశాల మేరకు మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ యో చేసుకున్న ఒప్పందం ప్రకారం కళాశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని పుడమిని కానుకగా ఇవ్వాలంటే ఈ రోజు మనందరం చెట్టును కాపాడుకోవాలని అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న అత్యంత పెద్ద వయసు గల చెట్టును గుర్తించి తల్లి చెట్టుగా పూజించడం వల్ల విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు కోటయ్య, వెంకట్ రెడ్డి,



సావిత్రి, వృక్షశాస్త్ర విభాగం అధ్యక్షులు శివరాణి, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు డా. గంజి భాగ్యలక్ష్మి, కందుకూరి దుర్గా ప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎకో క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. పర్యావరణ సంస్థ ప్రతిజ్ఞ పుడమి తల్లీ... నా అస్తిత్వానికి కారణమైన నీ పట్ల సర్వదా, కృతజ్ఞతతో, బాధ్యతతో ఉంటానని సకల ప్రకృతిని గౌరవిస్తానని, సమస్త జీవ రాసుల పట్ల కరుణతో మెలగుతానని, జీవ వైవిధ్యాన్ని పరిరక్షిస్తానని సహజ వనరులను సంరక్షిస్తానని వస్తు వినియోగాన్ని, వ్యర్థాలను తగ్గిస్తానని, విద్యుత్ మరియు నీటిని పొదుపు చేస్తానని నేలమ్మను కాపాడుకుంటానని కాలుష్యాన్ని నివారిస్తానని చెట్లు నాటుతానని, వన సంరక్షణ చేపడతానని వాతావరణ సమతుల్యతకు పాటుపడతానని పర్యావరణ అనుకూల జీవనాన్ని గడుపుతానని ప్రకృతి వనరుల సమిష్టి ఉపయోగా నికి, సానుకూల పర్యావరణ విధానాల కొరకు పనిచేస్తానని భావితరాల భద్రతకు, సుస్థిర భవిష్యత్తుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## సర్పంచి చొరవతో తీరిన గాంధీనగర్ వాసుల మంచినీటి కొరత

**కట్టంగూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రం పరిధిలో 1వ వార్డు పరిధిలోని గాంధీనగర్ లో గత కొన్ని రోజులుగా సాగర్ వాటర్ పైపు లైన్ లో సమస్య ఏర్పడడంతో అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో గాంధీనగర్ వాసులు స్థానిక వార్డు సభ్యులు కళ్లెం నాగేశ్వర రావు కు తెలియజేయడంతో సదర్ వార్డు సభ్యుడు స్థానిక సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ కు తెలియజేశారు. దీంతో చొరవ తీసుకున్న



సర్పంచి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందితో కలిసి దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు. దీంతో కాలనీ వాసులకు కృష్ణా జలాలు అందుతున్నాయి. సందర్భంగా కాలనీవాసులు తక్షణమే స్పందించి సమస్యను తీర్చిన స్థానిక సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ కు, స్థానిక వార్డు సభ్యులు కళ్లెం నాగేశ్వరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05**

గ్రామాన్ని,గ్రామ ప్రజలను నిత్యం కాపాడేటువంటి గ్రామదేవతల ఆలయాలలో ప్రతిరోజు ధూపదీప నైవేద్యాల కొరకు దాతల సహకారం కోరిన ఆలయాల కమిటీ సభ్యుల కోరిక మేరకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. గురువారం నార్కెట్పల్లి కి చెందిన కిషోర్ ఫర్టిలైజర్స్ ఏజెన్సీ నిర్వాహకులు ధూపదీప నైవేద్యాలకు తమ వంతు సహకారంగా పదివేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. నెలవారి చందాలు ప్రకటించినటువంటి దాతలు గట్టు రమేష్, బోయపల్లి శ్రీనివాస్,బండారు శ్రీనివాస్, కలకూరి నాగరాజు, సందీప్ టెక్స్టైల్స్, దుబ్బాక యాదిరెడ్డి,రేపాల శంకర్, ఐతరాజు యాదయ్య, వారు ప్రకటించినటువంటి ధన రూప,వస్తురూప పూజా సామాగ్రిని కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలకు గ్రామదేవతల కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు కోరుకున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆమనగంటి రాములు, ఖమ్మంపాటి రాములు, బోయపల్లి శ్రీనివాస్,ఐతరాజు యాదయ్య, బెల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మృతికి టిపిసిసి నేత దైద రవీందర్ సంతాపం

**కట్టంగూర్ ఫిబ్రవరి 5 ప్రభాతవా ర్త**



మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి.. చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, వరికుప్పల నాగరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, బొల్లెపల్లి సర్పంచి వల్లపు శ్రీనివాస్ రెడ్డి, బొల్లెపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ జింజిరాల వెంకన్న, వార్డు మెంబర్ నాగార్జున, పెద్ద గౌడ్ రామ్ లింగయ్య, ముషం యాదగిరి, సతీష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జెల్లా పరమేష్, రామకృష్ణ, సైదులు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రెండు బైకులు ఢీ ఇద్దరికి సీరియస్

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మేళ్ళచెరువు నుంచి మండల కేంద్రమైన చింతలపాలెం రహదారిలో గురువారం ఏదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనములు అతివేగములో ఢీకొనగా ఇద్దరికీ భలమైన గాయాలయ్యాయి. సీరియస్ గా ఉన్న ఇద్దరిని వెంటనే ఖమ్మం వైద్యశాలకు తరలించారు. వెల్లటూరుకు చెందిన దాసు సైదులు మరొకరు పీక్లానాయక్ండకు చెందిన బాణోతు హరీష్ వీరిద్దరికి భలమైన గాయాలయ్యాయి. అత్యవసర చికిత్సకోసం ఖమ్మంకు తరలించారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05** కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని గురువారం నార్కెట్ పల్లి మండల కేంద్రంలో తాపీ మేస్త్రిల ఆధ్వర్యంలో కరపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విబ్జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాపీ మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య,కార్యదర్శి బొల్లెద్దు సైదులు, కుక్కల వెంకన్న, మంద వెంకటేశ్వర్లు, చిరుమర్తి లింగస్వామి, ముత్యాలు, లింగస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపకారణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05**

రాష్ట్రంలోని దివ్యాంగులు ప్రభుత్వమిచ్చే ఉపకరణాల కోసం ఈ నెల 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ట్రై సైకిళ్లు, ల్యాప్టాప్లు, బ్యాటరీ వీల్ ఛైర్లు, ట్యాబ్లు, 5జీ స్మార్ట్ ఫోన్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొంది. అర్హులైన దివ్యాంగులు ఓబీఎంఎంఎస్ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని, గతంలో దరఖాస్తు చేసినప్పటికీ.. ఉపకరణాలు అందని దివ్యాంగులు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం....
### 120 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లను కాంగ్రెస్ కైవసం.....
### గత ప్రభుత్వం కుటుంబ పాలన ప్రభుత్వం...
### . మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...



**కోదాడ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సుమారు అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పాగా వేస్తుందని సివిల్ సప్లై, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా కోదాడ ప్రజలు నన్ను నా సతీమణిని ఎంతో ఆత్మీయంగా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు మేము ఎప్పుడూ రుణపడి ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో కొంత తాను ముఖ్యపాత్ర పోషించడం కోదాడ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాదు నుండి గద్వాల వరకు, పరిగి నుండి కోదాడ వరకు సుమారు 120 మున్సిపాలిటీ కార్పొరేషన్లు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని అన్నారు. ఈ 120 కార్పొరేషన్ మున్సిపాలిటీలలో 16న కాంగ్రెస్ చైర్మన్లు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిపాలన 24 గంటల అందుబాటులో ఉండి పాలన సాగిస్తుందన్నారు. గతంలో కుటుంబ పరిపాలనలో ప్రజలు నలిగిపోయారన్నారు. హుజూర్ నగర్, కోదాడ ప్రజల దీవెనలుగా భావిస్తూ ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా ఆదరించిన కోదాడ, హుజూర్ నగర్ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. రాజకీయాలలో నాకంటే ఎక్కువ పని చేసే నాయకులు చాలా తక్కువగా ఉన్నారని గుర్తు చేశారు. డిసెంబర్, 7 2023 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రెండు కోట్ల 80 లక్షల మందికి 12 కోట్ల ఖర్చుతో నాసిరకం దొడ్డిబియ్యం ఇచ్చేవారన్నారు. ఆ బియ్యం ప్రజలు తినకుండా తక్కువ రేటుకు పక్కదారి పట్టిస్తున్నారని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగనే స్వతంత్ర భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా లేనిది మొట్టమొదటిసారిగా మంచి నాణ్యత కలిగిన సన్న బియ్యం మూడు కోట్ల పదిహేడు లక్షల మందికి 13600 కోట్ల ఖర్చుతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలకు పౌరసరఫరాల ద్వారా సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో రైతులను సన్న రకాల వడ్లు పండించే విధంగా క్వింటా కు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తు ఆ వడ్లను రైతుల వద్ద నుండి కొని మన మిల్లులలోనే సన్న బియ్యం తయారుచేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక సానుకూలత ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక కోదాడ నియోజకవర్గంలో 26 కోట్లతో వంద పడకల హాస్పటల్ నిర్మాణం, 2.5 కోట్లతో సిటీ స్కాన్, పెద్ద చెరువు అభివృద్ధి, ఓల్డ్ నేషనల్ హైవే విస్తరణ, సెంట్రల్ లైటింగ్, 50 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణం, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కూల్స్ కాలేజెస్ కి నిధులు మంజూరు చేసామని తెలిపారు. కోదాడ నియోజకవర్గంనలుమూలల లో నీరు ఉన్న ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేశామని, పాలేరు రిజర్వాయర్ నీరు మోతే కు తీసుకొచ్చామని, కోదాడలో 200 కోట్ల కేంద్ర నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టబోతున్నామని, 15 కోట్లతో రాష్ట్రంలో అధునాతనమైన బస్ స్టాండ్, బస్ డిపోని నిర్మాణం చేపడతామని, కోదాడ నుండి హైదరాబాదుకు ఏసీ బస్సులు ఏర్పాటు చేయిస్తానని, హుజూర్ నగర్ లో ప్రభుత్వ అగ్రికల్చర్ కాలేజీని గవర్నర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించామని, ఆర్ అండ్ బి, కోర్టు కొత్త భవనాలు, ప్రభుత్వ భవనాల ఆధునిక మౌలిక సదుపాయాలకు కృషి చేశామని, ప్రభుత్వం ఏర్పడి 750 రోజులు అవుతున్న ఒక్కరోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా రాష్ట్రంలో ప్రజల అవసరాలను తెలుసుకొని ముందుకు పోతున్నామన్నారు. కోదాడ లో 14 వ వార్డులో బ్రిడ్జి, డ్రైనేజీలు పూర్తి చేస్తానని, కోదాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ లు పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో మెరుగైన ఫలితాలను సాధించాలని ఎంపీడీవో మల్సూర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చూడాలని తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఉపయోగించుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. పలు పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన డిప్యూటీ సీఈవో శిరీష



**మునగాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సింహులగూడెంలో నర్సరీ సెంటడిప్యూటీ సీఈవో శిరీష పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితహారం మొక్కలు ఏపుగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరుపక్కల మొక్కలు నాటే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కే. రమేష్ దీన దయాల్ , ఎంపీ ఓ నరేష్, ఏపీఓ శైలజ, టి ఏ రాంబాబు ,ఎఫ్ ఎ కళ్యాణి పాల్గొన్నారు.

## గ్రామంలో దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారం

**మునగాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**



మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అపరిశుకృతంగా ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కృషి చేసినట్లు గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ సమస్యపై సంబంధిత డిఈ దృష్టికి తీసుకపోగా స్పందించినట్లు తెలిపారు. దీంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు గ్రామ విద్యుత్ స్తంభాల కు జనవాసాల మధ్యలో ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం లను ,విద్యుత్ స్తంభాలక కొత్త విద్యుత్ వైర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వీరబోయిన నరేష్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చెస్ పోటీ లో జిల్లా స్థాయికి ఎంపికైన వేద శ్రీ

**మునగాల ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



: కోదాడలోని బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించిన సీఎం కప్ చెస్ విభాగంలో నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు మునగాల చెందిన బంగారపు వేద శ్రీ ఎంపికయ్యారు. మునగాల లోని ట్రినిటీ స్కూలులో ఐదవ తరగతి చదువుతున్నట్లు ప్రిన్సిపల్ జాకబ్ రాజ్ తెలిపారు. బంగారపు వేద శ్రీ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఎస్.కె అన్జామ్, ఆమె ను అభినందించారు.




## కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

స్పర్శ్ లెప్రసీ వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ని కస్తూర్బా బాలికల వసతి గృహంలో లెప్రసి వ్యాధి పై గురువారం ప్రతిజ్ఞ చేసిన అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ డిప్యూటీ పారామెడికల్ అధికారి ఒంటెపాక అమర్ కుమార్ మాట్లాడుతూ వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ప్రతిజ్ఞ ను అన్ని వసతి గృహాలలో, పాఠశాల లో జనవరి 30 2026 నుండి ఫిబ్రవరి 13 2026 వరకు వైద్య ఆరోగ్య శాఖ చే నిర్వహిస్తున్నట్లు కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై ,వీపుపై ,ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్ల చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తల కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారిని గుర్తించి నిర్ధారణ అనంతరం వారికి ఎం. డి. టి. చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సముద్రాల సూరి హెల్త్ అసిస్టెంట్ తొనుకునూరి కృష్ణ మూర్తి, ఎ.ఎన్.ఎం సుజాత,కె. జి. బి. వి ఉపాధ్యాయినులు విజయ, సునీత మోనిక, అనిత పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలోగురువారం ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. సహజ సిద్ద పద్ధతులతో భూసారం పెంచడం, చీడ పీడల నివారణపై ఎలాంటి పెట్టు బడులు లేకుండా పలు పద్ధతులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ నుండే ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, వెంకటరమణ, సైదులు, యాదగిరి, శ్రీహరి, సీతారామయ్య, శ్రీనివాసరావు, రఫీక్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్ కు ఏడాది జైలు శిక్ష

**అనంతగిరి ఫిబ్రవరి 05 ప్రభాత వార్త:**

రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మరణానికి కారణమైన బస్సు డ్రైవర్కు కోదాడ మేజిస్ట్రేట్ ఏడాది జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధించారు. అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం 2018 జనవరి మండల పరిధిలోని పాలవరం తండ వద్ద స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో గ్రామానికి చెందిన భూక్య కోటేశ్వరరావు ప్రమాద స్థలంలో చనిపోయారని అన్నారు.కోదాడ పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్ హుస్సేన్ అతివేగంతో,అజాగ్రత్తగా నడుపుతూ బస్సును ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో భూక్య కోటేశ్వరరావు మృతి చెందాడనీ,అప్పటి ఎస్సై మంజునాథరెడ్డి కేసు నమోదు చేసి పూర్తి ఆధారాలను కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పూర్తి విచారణ అనంతరం ఆరోపణలు రుజువు కావడంతో బస్సు డ్రైవర్ హుస్సేన్ కి శిక్ష విధిస్తూ మొదటి అదనపు మేజిస్ట్రేట్ మొహమ్మద్ ఉమర్ గురువారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ గౌస్ పాషాను కుటుంబ సభ్యులు అభినందించారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం



నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5

నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, సంక్షే!!!మఅభివృద్ధిలో సాగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతామని స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి అన్నారు. నందికొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.సాగర్ ప్రజలు గత రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్ల పట్టాల సమస్యపై ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పట్టాల పంపిణీకి మార్గం సుగమం చేసినందుకు ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**మున్సిపాలిటీని క్లీన్ స్వీప్ చేస్తాం...**

గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాగర్ నియోజకవర్గంలో 75!! పైగా స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ. అదే స్ఫూర్తితో రాబోయే మున్సి పల్ ఎన్నికల్లో!!!నందికొండ మున్సిపాలిటీలోని!!!12 వార్డులు అదేవిధంగా హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డులతో కలిపి మొత్తం 24 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు.సాగర్ లో అమృత్ స్కీమ్ ద్వారా ..32 కోట్లతో తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామని అలాగే ..6 కోట్లతో రోడ్ల పనులు ప్రారంభించామని, మరో ..15 కోట్లు అంతర్గత రోడ్ల కోసం కేటాయించామని చెప్పారు. నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, నందికొండలో ఇప్పటికే 10 ఎకరాల స్థలాన్ని గుర్తించామని తెలిపారు.!!!సాగర్ లో విద్యుత్ అంతరాయం కలగకుండా చూస్తున్నామని, అయితే హాలియా నుంచి కాకుండా తిరిగి జన్కో సబ్ స్టేషన్ నుంచే పవర్ సప్లై అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించామని తెలిపారు.సాగర్ నియోజకవర్గంలో ఒక్క ఇంచు కూడా మట్టి రోడ్డు లేకుండా అన్నింటినీ సిసి రోడ్లుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిఈ సందర్భంగా తెలిపారు.

## చామలేడులో వైభవంగా రుద్రాభిషేకం

**శివ స్వాములకు బిక్ష, గురువులకు ఘన సన్మానం**

గుర్రంపోడు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

:గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామం గురువారం శివనామస్మరణతో మారుమోగింది. స్థానిక శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. లోక కల్యాణార్థం స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం జరిపించారు. పంచామృతాలతో నిర్వహించిన ఈ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల నుండి విచ్చేసిన శివ స్వాములకు భక్తుల సహకారంతో బిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. మాల ధారణలో ఉన్న స్వాములందరికీ పవిత్ర వాతావరణంలో భోజన సదుపాయం కల్పించారు.కార్యక్రమంలో భాగంగా చామలేడు శివ స్వాములకు మార్గదర్శకులు, ఆధ్యాత్మిక గురువులైన అనేపర్తి శివాజీ పంతులు గారిని శివ స్వాములందరూ కలిసి ఘనంగా సన్మానించారు.



ఆధ్యాత్మిక మార్గంలో తమను నడిపిస్తున్న గురువుగారి సేవలను కొనియాడుతూ, ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. భక్తిరస పూరితమైన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:

మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ. రమేష్, హాలియా మున్సిపాలిటీ ఎన్నికల అధికారి, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలం కొత్తపల్లి రైతు వేదికలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని పోలింగ్ సిబ్బందికి



స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ అధికారి ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పోలింగ్ స్టేషన్లో క్రమశిక్షణ పాటించాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తన నియమాలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పిఓలు, ఏపీవోలు, జోనల్ అధికారులు, టిఓటిలు, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేస్తాను.. అవకాశం ఇవ్వండి.

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:.

అవకాశం ఇస్తే మీకు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని 42వ వార్డు సీతారాంపురం సిపిఎం బలపరిచిన బారాస అభ్యర్థి కమటాల స్వరూపమణిదీప్ అన్నారు. మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సీతారాంపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్ల ఓట్లను అభ్యర్థించారు. . ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ శ్రీదేళ్ల సత్యవేణి శ్రీనివాస్,బీసం సంతోష్,మాలి రేణుక, దేవులపల్లి లింగమ్మ, ఎండి గౌసియా, ప్రేమ్ నాయుడు,పీకల దుర్గాప్రసాద్, సిపిఎం నాయకులు చోటు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు కీలకం

మిర్యాలగూడ: ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:.

మున్సి పల్ఎన్నికల నిర్వహణలోప్రిసైడింగ్ అధికారుల విధులు కీలకమని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గాజుర్ల రమేష్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం లోని కళాభారతిలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతులను సందర్శించి మాట్లాడారు. ఫిబ్రవరి 11న నిర్వహించనున్న ఎన్నికలకు ఎన్నికల సిబ్బంది సమాయత్తం కావాలని కోరారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ శిక్షకుల చేత అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రధానంగా బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేయడం, ఫారం 23 (బాలట్ పేపర్ అకౌంట్) పి ఓ డైరీ, డిక్లరేషన్ లను పూరించడం తదితర అంశాలను పాటిస్తూ ఓటరు స్వేచ్ఛ గా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా య ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య, శ్రీను ,సైదిరెడ్డి, సిబ్బంది శంకర్ పాల్గొన్నారు




## ఎన్నికలఏర్పాట్లపై డి ఎస్ పి, మున్సిపల్ కమిషనర్ తనిఖీలు.

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5



మున్సిపాలిటీఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజుమున్సి పల్ కమిషనర్అశోకరెడ్డి తో కలిసి గురువారంమున్సిపాలిటీలోని డీఆర్సీ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలు, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు. వీరి వెంట సాగర్ సిఐ శ్రీను నాయక్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్పఅం తరాయం

త్రిపురారం,ఫిబ్రవరి 5. ప్రభాతవార్త :.

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి విద్యుత్ సరఫరా అందిస్తున్న స్థానిక విద్యుత్ ఉప కేంద్రం 33/11 కెవి నుండి 11 కెవి త్రిపురారం టౌన్ ఫీడర్ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీకి ఈనెల 6న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వరకు సరఫరా నిలిపి వే స్తున్నట్లు విద్యుత్ ఏఈ అ దావత్ బాలు తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ ప్రాంత పరిధిలోగల వివిధ రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవల ందించే కెందుకు ఎల్ టి లైన్ మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్తు ఉద్యోగులు, సిబ్బంది,అధికారులకు సహకరించాలన్నారు.

## వి ఎస్ ఆర్ విద్యార్థినీ ఉత్తమ ప్రతి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:



సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 33వ సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్, ఒలంపియాడ్ టాపర్స్ మరియు యంగ్ అచీవర్స్ అవార్డు ఫంక్షన్ను ఈనెల 3న రవీంద్ర భారతి ఆడిటోరియం హైదరాబాదులో అవార్డు ఫంక్షన్ నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో హాలియాలోని జూబ్లీ హై స్కూల్ విద్యార్థిని కే సింధు 9వ తరగతి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, జిల్లా స్థాయి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించి బహుమతి ప్రధానోత్స వం లో పాల్గొని బహుమతి పొందారు. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్ శివర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

# రేవంత్ రెడ్డి సీఎం తెలంగాణకా.. ఆంధ్రాకా?

### ఏపీ ఉద్యోగుల బదిలీలపై తీవ్ర అభ్యంతరం

**చింతపల్లి.:ఫిబ్రవరి 05 ప్రభాతవా**

తెలంగాణలో అంతర్రాష్ట్ర ఉద్యోగుల బదిలీల అంశంపై రాజకీయ దుమారం చెలరేగుతోంది. మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నామపురం మాజీ ఎంపీటీసీ ఉరిపక్క సరిత నగేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. అంతర్రాష్ట్ర బదిలీల పేరుతో 1943 మంది ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులను తెలంగాణకు బదిలీ చేయడానికి రేవంత్ సర్కార్ సుముఖత వ్యక్తం చేయడం తెలంగాణ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిన చర్యగా ఆమె అభివర్ణించారు. ఉద్యోగాలే లక్ష్యంగా, ఉద్యమ



త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు తలుపులు తెరవడం తెలంగాణ ఉద్యమ ఆత్మను అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. తెలంగాణలో త్వరితగతిన ప్రమోషన్లు లభిస్తున్నాయన్న కారణంతో ఏపీ ఉద్యోగులు తెలంగాణకు రావడానికి ఆసక్తి చూపుతున్నారని, దానికి ముఖ్యమంత్రి స్వయంగా అనుమతి ముద్ర వేయడం పరిపాలనా నిర్ణయం కాదు, రాజకీయ ద్రోహమని సరిత నగేష్ ఆరోపించారు. ఇదే సమయంలో, సొంత రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న 1,369 మంది ఏపీ ఉద్యోగులను మాత్రం తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేయడం లేదని గుర్తుచేశారు. ఈ విధానం స్పష్టమైన ద్వంద్వ వైఖరేనా? లేక దాగిన రాజకీయ ప్రయోజనాలా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేరుగా ప్రశ్నించారు. తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు వరాలు కురిపించడం రాష్ట్ర ప్రజలతో చేసిన అన్యాయమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని, తెలంగాణ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని సరిత నగేష్ డిమాండ్ చేశారు.

# చండూర్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు

**చండూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**

చండూర్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు..గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, చండూరులోని 10 వార్డులలో ఉన్న సిపిఎం సానుభూతిపరులు ,ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ఆయన



రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు,మహిళలకు, కార్మికులకు, కూలీలకు ఇస్తానన్న వాగ్దానాన్ని అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం యూరియా యాప్‌ను విరమించుకోవాలని,ఈ యాప్ ఆన్లైన్ సిస్టం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చండూరు మున్సిపాలిటీలోని పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు,మురికి కాలువలు,దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ,సిపిఎం సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య,రవి,లింగస్వామి,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**చింతపల్లి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**



ప్రభుత్వాలు గోసంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,గోవధకు కారణమవుతున్నవారిని క ఠి న ం గా శిక్షి ంచాలని విశ్వహిందూ పరిషత్ ద్విక్షేత్ర సంఘటన మంత్రి ఉత్తమ్‌రావు కుదిడే అన్నారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీసాయి కృష్ణ గోకులం (గోశాల)లో నల్గొండ విభాగ్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గోసంరక్షణ చేయడం మనందరి బాధ్యతని, ప్రతిఒక్క రైతు గోఆధారిత వ్యవసాయం చేయాలన్నారు.గోఆదారిత ఉత్పత్తులను ప్రోత్సహించి వినియోగించాలన్నారు. శుభకార్యాలలో గోపూజ ముందుగా తప్పని సరి నిర్వహించాలని పిల్లలకు గోవు యొక్క విశిష్టత తెలియజేయాలన్నారు. గోరక్షణ చట్టం ఉన్నా ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు లొంగి గోవధ చేసేవారిని పక్కన చేర్చుకొని గోసంరక్షకులపై దాడులు చేస్తూ,భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియచేశారు.ఈ సమవేశంలో తెలంగాణ ప్రాంత సంయోజక్ సుభాష్ చంద్రర్,గోరక్షా ట్రస్ట్ జాయింట్ సెక్రటరీశ్యామ్ కూమార్,జిల్లా కార్మదర్శి సంపత్ వర్మ,జిల్లా గోసేవ ప్రముఖ్ గుర్రం వెంకటరమణ,మాల్ మర్రిగూడ ప్రఖండ అధ్యక్షుడు రాజేష్ సాగర్, సత్సంగ్ ప్రముఖ్ సత్యనారయణ.భజరంగ్దళ్ కౌన్సిలర్ ప్రదీప్,మల్లెపల్లి ప్రఖండ అధ్యక్షుడు లచ్చురామ్‌నాయక్,ఉపాధ్యక్షులు నాగార్జున రెడ్డి,కార్యదర్శి రాములు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నాగేష్, సీనియర్ నాయకులు కుకడపు రామకృష్ణ, శివర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి గొడుగు శీను, బొడ్డు మహేష్,గోశాల ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ్,ప్రఖండ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడే మిల్లర్‌లపై కేసు ఖాయం

**చండూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**

లేవీలో పాల్గొందాం..ధాన్యం మాయం చేద్దాం.అని భావించే మిల్లర్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఖాయం అని పౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు.గురువారం మునుగోడులో మాట్లాడుతూ కొందరు మిల్లర్‌లకు కస్టమ్ మిల్లింగ్ రైస్ చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.తమకు నిభందనలు పట్టవు అన్న చందాన వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు.అలా "మా ఇష్టం మేం ఇలాగే ఉంటాం.ఇలాగే చేస్తాం"అనుకుని బిజినెస్ చేసే

## ముగిసిన సీఎం కప్ క్రీడలు...



**చింతపల్లి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**

దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడలు కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు అహ్లాదకరమైన వాతావరణంలో ప్రారంభమై గురువారం విజయవంతంగా ముగిసాయి.ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎంపీడీఓ సుజాత,దేవరకొండ ఎంపీడీఓ పార్వతమ్మ,గుడిపల్లి ఎంపీడీఓ ఆండాలు,చింతపల్లి ఎంఈఓ నీరుడు అంజయ్యలు ముఖ్య అధితులుగా హాజరెయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అత్యంత అవసరమని అన్నారు.క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు.అలాగే గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా మరింత కృషిచేసి విజయం సాధించేదిశగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.యువతలో క్రీడాస్ఫూర్తి,ఆరోగ్య జీవనశైలి పెంపొందించడమే లక్ష్యంగా సీఎంకప్ టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని తెలిపారు.క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం అనంతరెడ్డి,స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య,మాజీ ఎంపీటీసీ కుంభం శ్రీశైలం,స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ కోచ్‌లు ప్రకాష్ నారాయణ,కోటేష్, పీడీలు చంద్రయ్య,ఎల్లయ్య,రంగా నాయక్,తస్లీమ్,ఇద్దయ్య, మల్లేష్,శ్రీను నాయక్,సైదులు,వెంకట్,రెహానా,నాగలక్ష్మి మ్మ,రవీందర్, పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమం

**చండూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో నల్లగొండ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శిక్షణ తరగతులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు.పిఓఎస్,ఎపిఓఎస్,జోనల్ ఆఫీసర్స్ లకు గురువారం మాస్టర్ ట్రైనర్స్ ఎం వెంకటేశ్వర్లు,ప్రసాద్ శిక్షణా తరగతులను నిర్వహించారు.




## పదేళ్ల నిర్లక్ష్యానికి చెక్

### రాంరెడ్డిపల్లిలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**చింతపల్లి. ఫిబ్రవరి 05 ప్రభాతవా**

ఏళ్ల తరబడి పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లో మగ్గిన రాంరెడ్డిపల్లి గ్రామానికి చివరకు వెలుగు వచ్చింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ప్రత్యక్ష చొరవతో, గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో ఈరోజు "ప్రజా బాట" కార్యక్రమం ద్వారా గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా గత పాలకులు పట్టించుకోని విద్యుత్ సమస్యలను, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచింది. గ్రామాభివృద్ధిని నినాదాలకే పరిమితం చేయకుండా కార్యాచరణగా మార్చిన సర్పంచ్ లపంగి నర్సింహా, గ్రామ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి పనులకు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లపంగి నర్సింహా మాట్లాడుతూ –"ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అండతో రాంరెడ్డిపల్లిని అభివృద్ధిలో ముందుండే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా, సీనియర్ నాయకులు వెన్నమనేని సుధాకర్ రావు, దామోదర్ రావు, లైన్మెన్ వెంకన్న, వార్డు మెంబర్ లపంగి మహేందర్, పగిళ్ల శంకర్, బలుసుల సోమయ్య పాల్గొన్నారు.

## మర్రిగూడ లో సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత

**చింతపల్లి. ఫిబ్రవరి 05 ప్రభాతవా ర్త:**

మర్రిగూడ మండల విద్యాధికారి శ్రీనివాస్ కి మధ్యాహ్న భోజన కార్మికుల సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందజేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు ఈ నోటీసును అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఖుదాబక్షపల్లిలో స్టేషనరీ పంపిణీ

**చింతపల్లి. ఫిబ్రవరి 05ప్రభాతవా**




ఖుదాబక్షపల్లి గ్రామంలో బెతెల్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్సిళ్లు, ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గిరీష్ పార్వతమ్మ , నూతనంగా ఎన్నికైన రెండో వార్డు సభ్యుడు మైలారపు రాజు , ఏడో వార్డు సభ్యుడు మేతరి యాదయ్య , అలాగే సత్తయ్య, సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ట్యూషన్ టీచర్స్ బూడిద కృష్ణయ్య , బూడిద జ్యోతి , బూడిద పుష్పలత , బూడిద జీవన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# భక్తి శ్రద్ధలతో స్వామివారి చక్ర తీర్థం

## నేటితో ముగియనున్న ఉత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05** మండలంలోని ప్రసిద్ధ హరి హర క్షేత్రం గోపులాపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం హోమములు, బలిహరణం, మధ్యాహ్నం యాగ శాలలో పూర్ణాహుతి, స్వామి వారి కోనేరులో చక్రతీర్థం వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంకాలం స్వామి అమ్మవార్ల సన్నిధిలో దోపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి గాక వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివస్తు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. గతం కన్నా గుట్టపై వసతులు మెరుగుపడటంతో వాహనాలలో వచ్చే వారి సంఖ్య మరింతగా పెరిగింది. ఆలయ అభివృద్ధి పనులతో గతం కన్నా ఈసారి ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు జనవరి 29న ప్రారంభమైనటువంటి శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నేడు నిర్వహించే శతకలశాభిషేకం, ధ్వజపట ఉద్వాసన, దేవత ఉద్వాసన, పుష్పయాగం, ఏకాంత సేవలు,పవళింపు సేవ తో ముగియనున్నట్లు ఆలయ



అర్చకులు, యజ్ఞాచార్యులు ప్రతాపురం మత్స్యగిరి స్వామి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యక్రమాలలో అర్చక బృందం ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.




# గ్రామ శాఖ కార్యవర్గం ఎన్నిక

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05**



మండలంలోని ఔరవాణి గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ను కార్యకర్తలు గురువారం ఎన్నుకున్నారు. మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షునిగా ముక్కామల శ్రీనివాస్ యాదవ్ను కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన ముక్కామల శ్రీనివాస్ యాదవ్ ను పార్టీ కార్యకర్తలు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ క్షేత్రస్థాయి అభివృద్ధికి అందరము కలిసి కృషి చేయాలని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తన ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలుసభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకం

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



**కట్టంగూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త,** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపు నకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, ఐతగోని నర్సింహాగౌడ్, గోషిక అంజన్ కుమార్, మర్రి రాజరత్నం, కానుగు లింగయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, గంటకంపు లింగయ్య, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, మైనం ఉమా అంబేద్కర్, ముశం లావణ్య ఉమేష్, యర్కల శశిధర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరకుల సైదులు గౌడ్, మేడి విజయ్, చెరుకు శ్రీను, బొడ్డు పెల్లి రమేష్, మద్దెల గణేష్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, ఐతగోని సత్యంగౌడ్, మేడి రాములు, మేకల జనార్ధన్, మేకల రమేష్, మేడి వెంకన్న, మేడి శంకర్, మేడి ప్రేమ్ కుమార్, పేరపాక రవి, మాతంగి శంకర్, మేడి శంకర్, మేడి మధు, మైనం దేవేందర్, పిల్లి మహేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

## : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** మున్సిపాలిటీ ఎన్నికల వేళ ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామ పరిధిలోని పలు పార్టీల నాయకులు గురువారం ఎంఎల్ఏ వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొమురెల్లి నర్సిరెడ్డి కొమురెల్లి మాలింగారెడ్డి బ్రహ్మచారి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ కనిపెట్టిన పోలీసులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05**



ఎవరికి చెప్పకుండా హాస్టల్ నుండి తప్పించుకున్న విద్యార్థి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించి వారి బాధను తీర్చారు నార్కట్పల్లి పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం సమయం లో నార్కట్ పల్లి బీసీ హాస్టల్ నుండి 10 వ తరగతి చదువుతున్న నూకల శశాంక్ తండ్రి లేట్ నరసింహ,వయసు 15 సంవత్సరాలు, కులం: యాదవ్, గ్రామం: అన్నెపర్తి, నల్లగొండ జిల్లా కు, చెందిన విద్యార్థి హాస్టల్ నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోగా హాస్టల్ సిబ్బంది అతని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అందరూ కలిసి బాబు గురించి ఎంత వెతికినా ఆచూకీ లభించనందున అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. నార్కట్పల్లి ఎస్సై పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి బాలుని ఆచూకీ తెలుసుకొనుటకు సత్యనారాయణ, గిరిబాబు ఇద్దరు కానిస్టేబుల్లను నియమించగా వారు బాబు ఆచూకీ గురించి వెతుకుతూ గురువారం ఉదయం 9 గంటలకు భువనగిరి బస్టాండ్ నందు తప్పిపోయిన బాబుని పట్టుకొని పోలీస్ స్టేషను కు తీసుకొని వచ్చి పిఎస్ నందు ఎస్ ఐ సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించినారు. బాబు ఆచూకీ తెలుసుకున్న ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్ఐ అభినందించారు. ఇటువంటి చర్యలకు పాల్పడకూడదు అని విద్యార్థికి నచ్చజె చెప్పారు.

# వార్డు సమస్యను తీర్చిన సర్పంచ్, వార్డు సభ్యులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 05**



నిత్యం ప్రమాదాల కారణమవుతున్నటువంటి స్థలాన్ని మరమ్మతు చేయించాలని కాలినివాసుల విజ్ఞప్తి మేరకు తగు చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు ఉపక్రమించారు గ్రామ సర్పంచ్. మండలంలోని మాధవ ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొదటి వార్డులో మానస రెసిడెన్సి వద్ద నిత్య ప్రమాదాలు జరుగుతుండగా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్,ఉప సర్పంచ్ ల దృష్టికి తీసుకురాగా గురువారం ఆ ప్రాంతంలో సర్పంచ్ కందకట్ల రజిని యాదవ రెడ్డి, ఉపసర్పంచ్ పైళ్ల శ్రీనివాసరెడ్డి మట్టి పోయించి కాలనీవాసులకు ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. కాలనీవాసులు పెండింగ్లో ఉన్న తమ ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అడిగిన వెంటనే స్పందించి తమ కాలనీ సమస్య తీర్చినందుకు గ్రామ సర్పంచి కందకట్ల రజనీ యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి కి కాలనీవాసులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట వార్డు సభ్యురాలు సామ మహేశ్వరి శాంతి రెడ్డి,కాలనీ వాసులు శివకుమార్,కడారి శ్రీనివాస్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 5 ప్రభాత వార్త.**

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేస్తున్న స్వాములకు ఈరోజు రాయిపల్లి గ్రామ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ మండల నాయ కులు నాతి బిక్షపతి గౌడ్ వాణి దంపతులు (అన్నప్రసాదం,బిక్ష,) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడు అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని శివ స్వాములు ఆశీర్వదించారు కార్యక్రమంలో బెజ్జరబోయిన సాయి మరియు గురు శివస్వామి అయోధ్య, శివ స్వాములు నరసింహ, సోమేశ్, నర్సిరెడ్డి, శ్రీశైలం, భాగ్యలక్ష్మి ,శ్యామ్, విజయ్, ఉపేందర్, వెంకటేష్, యాదగిరి నర్సయ్య, ప్రసాద్,సంతోష్, సందీప్,పురుషోత్తం,దామోదర్ సాయి,రాజు, మల్లేష్, విప్లవ్,రవి,సురేష్,భక్తులు తదితరులు స్వాములు పాల్గొన్నారు

# పుర పోరులో.....నువ్వా.....?నేనా....?

### నేరేడుచర్లలో చైర్మన్ పీఠం చేజిక్కేనా.....కారెక్కేనా.....

### అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఉత్కంఠ పోరు

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

### సై... అంటే.... సై

**నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీల మధ్య ఉత్కంఠ పోరు నెలకొంది, నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయతీ నుండి 2018 సంవత్సరంలో మున్సిపాలిటీగా ఏర్పడింది, 15 వార్డులకు గాను మహిళల ఓటర్లు 7116, పురుషులు 6629, ఇతరులు ఒక్క ఓటుతో మొత్తం 13746 ఓటర్లు ఉన్నారు, 2020 సంవత్సరం జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో బి ఆర్ఎస్ 15 స్థానాలలో, కాంగ్రెస్, సిపిఐఎం, తెలుగుదేశం పార్టీ కూటమి15 స్థానాలలో, బిజెపి 13 స్థానాలలో పోటీ చేయగా అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ 7 స్థానాలలో గెలుపొందింది, కాంగ్రెస్ కూటమి 8 స్థానాలలోవిజయం సాధించగ ఎస్ సి జనరల్ చైర్మన్ పీఠాన్ని కో ఆప్షన్ ఓట్లతో బి ఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది, ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ15స్థానాలలో, బిఆర్ఎస్14 స్థానాలలో, జనసేన పార్టీ బి ఆర్ఎస్ మద్దతుతో ఒక స్థానం, బిజెపి 15 స్థానాలలో, సిపిఐ ఎం రెండు స్థానాల లో పోటీ చేస్తూ మిగిలిన స్థానాల్లో బి ఆర్ఎస్ పార్టీకి మద్దతునిస్తుంది, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, రాష్ట్ర మంత్రివర్గంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులతో విజయం సాధిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తూ ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల గెలుపు కోసం దశ దిశ



నిర్దేశాలు సూచిస్తూ 15 వార్డులు గెలుపొందాలని కాంగ్రెస్ శ్రేణులను ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తున్నారు, ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రేగట్టే మల్లికార్జున రెడ్డిల సలహాలు సూచనలతో ప్రభుత్వ వైఫల్యాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు, అంతేకాకుండా బి ఆర్ఎస్ తో పాటు జనసేన సిపిఐఎంలు తమకు మద్దతు ప్రకటించి ఎన్నికల బరిలో ఉండటం వలన రెండవసారి కూడా చైర్మన్ పీఠం దక్కించుకుంటామని బి ఆర్ఎస్ శ్రేణులు ఆశాభావంతో ఉన్నారు, నియోజకవర్గానికి బలమైన నాయకుడు లేకపోవడంతో స్థానిక నాయకుల పైనే ఆధారపడుతూ ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ గెలుపు కోసం తీవ్రంగా పోరాటం చేస్తున్నారు, ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో 15 వార్డులలో పోటీ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూతమ బలాన్ని నిరూపించుకోవాలని అన్ని వార్డులలో అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు, నామినేషన్ల ఉపసంహరణ పూర్తయి గుర్తులు కేటాయించడంతో అన్ని పార్టీల అభ్యర్థులు వార్డుల్లో ప్రచారాన్ని ఉధృతం చేశాయి, ఆయా వార్డుల్లో గెలుపోటములపై ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి, చైర్మన్ పీఠంపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు

# 15 వార్డులకు 15 గెలవడమే లక్ష్యం.....

### సర్వే చేయించా.. సర్వేలలో ముందే ఉన్నాం.......

### రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలలో 15 వార్డుల కు15 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటమే నా లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు,గురువారం నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వార్డు ఇన్ చార్జి లు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. ఇప్పటికే ప్రతి వార్డులో సర్వేలు నిర్వహించామని 15 గెలిచేందుకు ముందంజలో ఉన్నామని పేర్కొన్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులకు15 వార్డులు గెలిస్తే మీ వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని వారికి పోటీ చేసిన అభ్యర్థులకు మంత్రి హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల్లోనే రికార్డు స్థాయిలో చరిత్రలు గుర్తింపు ఉండే విధంగా అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో విద్య వైద్యం అగ్రికల్చర్ అంతర్గత రోడ్లు లిఫ్ట్ ఇరిగేషన్ లో చేపట్టిన పనుల గురించి వివరించారు. లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా కృష్ణా నది వెంట ఉన్న మండలాలకు అవసరం ఉన్నచోట లిఫ్టులను ఏర్పాటు చేస్తామన్నారు. తను మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన 800 రోజులు అవుతున్నాయని ఇంతవరకు ఒక్క రోజు కానీ ఒక గంట గాని సెలవు తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన పనులను చరిత్రలో



మర్చిపోని విధంగా చేయిస్తామన్నారు. ప్రజలు గర్వపడే విధంగా పనిచేస్తానన్నారు. గడ్డి పిల్లి లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నామన్నారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య సిపిఐ పార్టీ నాయకులు ధనుంజయ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కొఢతం చిన్న వెంకటరెడ్డి నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ రణపంగా నాగయ్య, బైరెడ్డి జితేందర్ రెడ్డి తాళ్ల సురేష్ రెడ్డి ఏరా బోయినవీరయ్య వల్లంశెట్ల రమేష్ బాబు కొణతం చిన్న సీతారామరెడ్డి, కొణతం ఆదిరెడ్డి, చిత్త నూరి సత్యనారాయణ, గుంటూరు శీను, మచ్చ శీను, కౌన్సిలర్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వామపక్షాల మద్దతుతో మున్సిపాలిటీలలో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వామపక్షాల మద్దతుతో మున్సిపాలిటీ లలో అన్ని స్థానాలలో గెలిచి కాంగ్రెస్ పార్టీ గెలిచి క్లీన్ స్విప్ చేస్తుందని రాష్ట్ర ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో 17 వార్డ్ సిపిఐ కౌన్సి లర్ అభ్యర్థి గుండు తిరుపత మ్మ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ వామపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పట్టణాభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలలో అధిక మొత్తంలో నిధులు వెచ్చించి ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి సంక్షేమాన్ని అందు బాటులోకి తెస్తామన్నారు. వామపక్ష పార్టీల కౌన్సిలర్లకు అభివృద్ధి పథకాలలో తగిన భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఓట్లతో సంభాషించి వార్డ్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారా యణ కాంగ్రెస్ నాయకులు యరగాని నాగన్న గౌడ్, బెల్లం కొండ వెంకటనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు,ఈడుపుగంటి సుబ్బారావు, దాస నాగేశ్వరరా వు, బచ్చు రామారావు తదిత రులు పాల్గొన్నారు.



# అనుమతుల్లేకుండా ఊరకుంట కట్ట తొలగింపు

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

**గుండాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** గుండాల రెవెన్యూ శివారు నూనెగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత గల ఊరకుంటను అక్రమంగా ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కుంట కట్టను తొలగించి, పిల్లరు గుంతలు తీయడంతో ఊరకుంటకు సంబంధించిన ఆనవాళ్లు పూర్తిగా చెరిపివేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నూనెగూడెం గ్రామ పరిధిలోని సర్వే నెం. 390లో ఎకరాలు 2-14 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఊరకుంట గ్రామానికి ప్రాణాధారంగా ఉంది. గతంలో ఈ కుంట అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులతో లక్షలాది రూపాయలు వెచ్చించి పూడిక మట్టి తొలగింపు, కట్ట మరమ్మత్తు పనులు నిర్వహించడంతో పాటు ఉపాధి హామీ కూలీలతో పలు పనులు చేయించారు. వర్షాకాలంలో వరదనీరు గ్రామంలోకి ప్రవేశించకుండా, రహదారులు కోతకు గురికాకుండా ఈ ఊరకుంట కట్ట కీలక రక్షణగా నిలుస్తోంది. అదేవిధంగా బోరుబావుల్లో నీటి ఊటలు పెరగడంలో, వేసవిలో పశువులు,గొర్రెల మేతకు, ఇతర అనేక బహుళ ప్రయోజనాలకు ఊరకుంట ఉపయోగపడుతోందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. అయితే, గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణం పేరుతో, నూనెగూడెం గ్రామ సర్పంచ్ భర్త మద్దెపురం పరుశరాములు గ్రామంలోని కొంతమంది కలిసి జనవరి 27న ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఊరకుంట కట్టను తొలగించి చదునుచేసి, పిల్లరు గుంతలు తీయడంతో చెరువు ఆకృతి పూర్తిగా నాశనం అయ్యిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని అదే రోజున నీటిపారుదల శాఖ గుండాల మండల ఇంజనీర్‌కు తెలియజేసినా, కుంటను రక్షించేందుకు సకాలంలో చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాఖాపరమైన నిర్లక్ష్యమే ఈ స్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. కలెక్టర్‌కు వినతి ఈ నేపథ్యంలో ఊరకుంటను ధ్వంసం చేసిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా తీసిన పిల్లరు గుంతలను వెంటనే పూడ్చివేయించాలని, రెవెన్యూ రికార్డు ప్రకారం ఊరకుంటకు హద్దులు ఏర్పాటు చేసి అక్రమ కబ్జాల నుంచి కాపాడాలని, అలాగే బాధ్యతారహితంగా వ్యవహరించిన ఇరిగేషన్ శాఖ ఏ.ఇ.పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ఊరకుంటను కాపాడకపోతే భవిష్యత్తులో గ్రామానికి తీవ్రమైన నీటి సమస్యలు ఎదురవుతాయని, వరదల ముప్పు పెరుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 48 గంటల నిబంధనను తూ.చా. తప్పకుండా పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లా పరిధిలో జరుగుతున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్నదని, ఈ సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధనను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుంచే అన్ని రకాల ఎన్నికల ప్రచార కార్యక్రమాలను



పూర్తిగా నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవధిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, అలాగే మీడియా, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా ద్వారా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు కొనసాగించరాదని తెలిపారు. 48 గంటల నిబంధనను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్-2019 లోని సెక్షన్ 209 ప్రకారం కఠిన చర్యలు తీసుకొని శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, మీడియా యాజమాన్యాలు అందరూ 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించి స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

## శ్రీ లింగబస్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరన

**బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

:మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల ప్రముఖ ఆలయం శ్రీ లింగబస్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఈఓ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం



బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బస్వయ్య గౌడ్, మాజీ దేవాలయ చైర్మన్ లు యర్రబోతు శ్రీనివాసరావు, ఆల్వ వీరారెడ్డి, ఆల్వ రామకృష్ణ రెడ్డి, ఆలెటి రాంకొండల్, కుంభం సుభాష్ గౌడ్, ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేష్, కుంభం భాస్కర్ గౌడ్, దాసరి బస్వయ్య, వాకిటి మల్లారెడ్డి, వాకిటి యాదిరెడ్డి, తలబోయిన కృష్ణ యాదవ్, ఆలయ పూజారి ఎలమంచి రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని 12 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డు ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తోంది, అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక మొదటిసారి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందరికీ అందుతున్నాయని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అనేక సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికలలో



పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మరింత అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

**గుండాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

పాచిల్ల గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాచిల్ల గ్రామ సర్పంచి అలంశెట్టీ మహేష్, ఉపసర్పంచ్ పందుల రమేష్, వార్డు సభ్యులు తునం సదానందం, పందుల వెంకటయ్యతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండలానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో పర్యటించారు. గుండాల మండల సహాయ ఇంజనీరు బాలు, సహాయ ఇంజనీరు నరసింహులు, సీనియర్ లైన్ పరిశీలకుడు నరసయ్య, లైన్ పరిశీలకుడు అంజయ్య, లైన్మెన్ శేఖర్, ఆర్టిజన్ దశరథలు ప్రజా బాటలో పాల్గొని గ్రామంలోని విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో విద్యుత్ సరఫరా, దెబ్బతిన్న తీగలు, స్థంభాల స్థితి, వీధి దీపాల సమస్యలపై గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి



తీసుకువచ్చారు. సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సహాయ ఇంజనీరు బాలు తెలిపారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా బాట కార్యక్రమంతో గ్రామస్థుల్లో సంతృప్తి వ్యక్తమై, సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామీణ పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడం అభినందనీయం

**రామన్నపేట, ఫిబ్రవరి ప్రభాతవార్త:**



గ్రామీణ పేదలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు ఇవ్వడం అభినందనీయమని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఆవుల రాములు అన్నారు. మునిపంపుల మాజీ సర్పంచ్ దేవీరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి సహకారంతో గత 60 రోజుల క్రితం ఉచిత కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం గురువారం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి ఆవుల రాములు మాట్లాడుతూ సమస్య ఉండి కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్ చేయించి కంటి అద్దాల పంపిణీ చేయడం అభినందనీయమని, మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా 2000 మందికి కంటి పరీక్షలు ఉపయోగపడడం మంచి పరిణామం అన్నారు. చాలామంది గ్రామీణ పేదలు కంటిచూపుతో ఇబ్బంది పడుతున్నారని, అవగాహన లోపంతో కనీసం వైద్య పరీక్షలు కూడా చేసుకోవడం లేదన్నారు. గత కాలం నుండి దేవిరెడ్డి కుటుంబ సభ్యులు గ్రామానికి వెన్నుదన్నుగా ఉండడం వారి సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, ఎంపీఓ రఫుల్ అలీ, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, పంచాయతి కార్యదర్శి రచ్చ వేణు, అఖిల పక్ష నాయకులు తాళ్లపల్లి జితేందర్, ఉయ్యాల నర్సింహా,, గాదె కృష్ణ, ఎండి నజీర్, పులిపలుపుల నాగార్జున, గ్రామపంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, ముత్తయ్య, రాములు పాసల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**

**గుండాల (మోత్కూర్,) ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 6, 7, 9, 10, 11 వార్డుల్లో ఎమ్మెల్యే సామేల్ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి బలమైన పునాదిగా మారతాయని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు తప్పనిసరిగా లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజన్నగూడెం, ఆరెగూడెం, ఇంది రానగర్, సాయిబాబా కాలనీ, వడ్డెర కాలనీ, ధర్మాపురం, గాంధీనగర్ తదితర కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే సరైన ఎంపిక అని, కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సామేల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ జి. లక్ష్మీ ్మనర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, బద్దం నాగార్జున రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## ఉద్యమ నాయకుడికి అవకాశం ఇవ్వండి బిఆర్ఎస్ 13వ వార్డు అభ్యర్థి చింతకింది

**పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు, అనంతరం బిఆర్ఎస్ 13వ వార్డు అభ్యర్థి చింతకింది శ్వేత కిరణ్ మాట్లాడుతూ.... తెలంగాణ కోసం అనేక ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనకి ఎంతో కృషి చేశానని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుడిగా అవకాశం ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి



**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:**

ఒక్కసారి ఆశీర్వదించే అవకాశం ఇవ్వండి అభివృద్ధి కి కృషి చేస్తానని బిఆర్ఎస్ ఆరో వార్డు అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి ్మ నర్సింహ అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని ఆరవ వార్డు మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జోరుగా కారు ప్రచారం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి ఎంతో గాను కృషి చేసిందని వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కారుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కర్నాటి అంజమ్మ, వేముల సుమన్ గౌడ్, కర్నాటి విగ్నేశ్వర్, కర్నాటి పాండు, గోలి యాదమ్మ, కళ్యాణి, గంజి వెంకటేష్,రూప, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రంలోని భోజనం చేయాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రంలోని భోజనం చేయాలని వారికి పరిశుభ్రమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీఓ శ్రీలత అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని సరుకులను శుభ్రత పాటిస్తూ భద్రపరుచుకోవాలని తెలిపారు. పిల్లలకు పిల్లలకు సరైన విధంగా భోజనాన్ని పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్ గౌడ్, అంగన్వాడి టీచర్ ఏ. శోభారాణి ఆయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కి అభినందనలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పోలీసు సేవాపథకం పొందిమిర్యాలగూడ టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ధనావత్ బిక్కు నాయక్ ని గురువారం మిర్యాలగూడ టూ టౌన్ సీఐ జెట్టి సోమ నర్సయ్య సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ 34ఏండ్లుగా పోలీస్ డిపార్ట్మెంట్లో సేవలు అందిస్తున్న బిక్కు, బుడ్డి తండా గ్రామాన్ని దత్తత తీసుకొని సారా రహిత గ్రామంగా మార్చడంతో పాటు పాఠశాల నిర్మాణానికి ఆర్థిక సాయం, చలివేంద్రం ఏర్పాటు, విద్యార్థులకు టై బెల్ట్ ల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలతో



స్ఫూర్తి నింపాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాంబాబు, రమేష్, ఏఎస్సై మట్టయ్య, హెడ్ కానిస్టేబుల్ బుచ్చిరెడ్డి, స్వర్ణనాయక్, యాదగిరిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి సమస్యలు పరిష్కరించాలి కలెక్టర్ చంద్ర శేఖర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

భూ భారతిలో అందిన సమస్యలపై రెవిన్యూ యంత్రాంగం క్షేత్ర స్థాయి విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని నల్గొండ కలెక్టర్ చంద్ర శేఖర్ అన్నారు. భూభారతి కేసుల పరిష్కారంలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. మండలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూముల వివరాల గురించి తహసిల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీ చేసిన తర్వాత తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను పరిరక్షి ంచడంతోపాటు, గతంలో ప్రభుత్వం ఇచ్చిన



అసైన్డ్ భూములలో సాగు చేసుకుంటున్న రైతులు, కౌలు రైతులు, తదితరుల వివరాలను సమగ్రంగా నమోదుకు తహసిల్దార్లు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ లు ఠాగూర్ రామకృష్ణ, కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆదరించండి..ఆశీర్వదించండి.అభివృద్ధి చేస్తా

మిర్యాలగూడ,ఫిబ్రవరి 5. ప్రభాత వార్త:.

రాజకీయ అనుభవం తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన తనను ఆదరించి ఆశీర్వదించి వార్డ్ కౌన్సిలర్ గా గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా పని చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపరిచిన నాల్గవ వార్డు స్వతంత్ర అభ్యర్థి పుట్టపాక శ్రీను యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఈదుల గూడ, భరత్ నగర్,రాం నగర్ బంధం, గొల్లగూడెం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తనను 4 వార్డ్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి చేసే సేవా కార్యక్రమాలను, అభివృద్ధినివివరిస్తూ ప్రచారం నిర్వహించారు.గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా పని చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపరిచిన నాలుగవ వార్డు



స్వతంత్ర అభ్యర్థి పుట్టపాక శ్రీను యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఈదుల గూడ, భరత్ నగర్,రాం నగర్ బంధం, గొల్లగూడెం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తనను 4 వార్డ్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి చేసే సేవా కార్యక్రమాలను, అభివృద్ధినివివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

## వార్డుపై గులాబీ జెండా ఎగరవేస్తాం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం

బిఆర్ఎస్ అభ్యర్థి నూనె మమత రవికుమార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి నూనె మమత రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని 30వ వార్డు బంగారుగడ్డ కాలనీలలో ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ, మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి



ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు. ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ బీసీ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి చిరంజీవి,దయాకర్ రెడ్డి, బిక్షం రెడ్డి,బంటు మనీ, ప్రవీణ్,జానకి రాములు,భూతరాజు లలిత,స్వాతి రెడ్డి, బంటు లలిత, గీత కొరివి,పుష్ప నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

మాడుగులపల్లి, ఫిబ్రవరి 05ప్రభాత వార్త



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గత పది సంవత్సరాల కాలంలో గ్రామంలో ఏమి అభివృద్ధి జరగలేదని సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య అన్నారు.గురువారం పాముల పాడు గ్రామంలో, ఐదు లక్షల ఎన్ఆర్ఈజీ ఎస్ నిధులతో,దాదాపు 120 మీటర్లు మేర సీ సీ నిర్మాణానికి సర్పంచ్,కొబ్బరి కాయ కొట్టి భూమి పూజా చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో, ఉప సర్పంచ్ ఎల్క మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులున్నారు

## దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త



:మండల పరిధిలో ని ఇంద్రియాల గ్రామం శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ భూములను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు దేవాలయ చైర్మన్ చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ రేవాలి అశోక్, గరిశే జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## 4వ వార్డులో గులాబీ జెండా ఎగరేస్తాం.



మిర్యాలగూడ, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త:.

పట్టణంలోని రాం నగర్ బంధం, గొల్లగూడెం, ఏనే ప్రాంతాలలో విద్యుత్తు, తాగునీరు, సీసీ రోడ్లు, పారిశుధ్యం తదితర కనీస మోలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వారి సహకారంతో నాలుగో వార్డులో గులాబీ జెండా ఎగరవేస్తామని సిపిఎం పార్టీ బలపరిచిన బారాస అభ్యర్థి చీమట వెంకట్రామయ్య యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఆయా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాం త ప్రజల ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డ్ తొలగింపు తో పాటు, ఈదుల గూడా ప్రధాన చౌరస్తాలో ప్రమాదాల నివారణకు లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వారికి నిస్వార్ధంగా సేవలందిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజల నుండి తనకు విశేష స్పందన వస్తుందని వారి ఆదరాభిమానాలు ఆశీర్వాదాలతో వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి వారికి సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు దుర్గంపూడి నారాయణరెడ్డి, చల్ల ఆంజనేయులు యాదవ్, నాయకులు చిమట శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేష్, నందకిషోర్ యాదవ్, చిమట మదార్, శక్తి స్వరూప్ తదితరులున్నారు.

## సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

మిర్యాలగూడ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:.



పట్టణ శివారు ప్రాంతమైన ప్రకాష్ నగర్ వార్డు సమగ్రాభివృద్ధి కొరకు ప్రత్యేకమైన ప్రణాళికతో కృషి చేస్తానని 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అవుట శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సహకారంతో వార్డుల్లో నెలకొన్న తాగునీరు, విద్యుత్తు,పారిశుధ్యము, సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత ప్రజల మనిషిగా మీ అందరి మధ్యలో ఉండే నేను మీ అందరికీ సుపరిచితుడనని, వార్డ్ కౌన్సిలర్ పదవి అధికార హోదాగా కాకుండా మీ ప్రజా సేవకుడిగా తనకొచ్చే అవకాశం గా భావించి సేవలందిస్తానన్నారు. శివారు ప్రాంతమైన వార్డు అభివృద్ధి కొరకు తాను ప్రత్యేకంగా రూపొందించుకున్న విజన్ తో పనిచేసేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తానన్నారు.

# మహిళా న్యాయవాది హంతకులను కఠినంగా శిక్షించాలి

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో యువ మహిళా న్యాయవాది స్వప్న ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆమె హత్యను నిరసిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ స్వప్న ను డోజర్ తో ఒకసారి కారుతో మరొకసారి టక్కర్ ఇచ్చి చంపడానికి ప్రయత్నించ డంతో ఆమె చాకచక్యంగా తప్పించుకున్నదని చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆమె పోలీస్ స్టేషన్ కు వెళ్లి రెండుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఏమాత్రం స్పందించలేదన్నారు. సరైన సమయానికి సరైన విధంగా పోలీసులు స్పందించి ఉంటే స్వప్న హత్య జరిగేది కాదన్నారు. స్వప్న హంతకులతో పాటుగా విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా తమ విధుల బహిష్కరణకు సహకరించాలని కోరుతూ న్యాయవాదులు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి



మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్, ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ఇన్చార్జి రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద లకు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, ఉప్పల గోపాల కృష్ణమూర్తి, కమతం నాగార్జున, చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, పిడమర్తి చంద్రయ్య, శ్రీను నాయక్, నాగరాజు నాయక్, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, రామారావు, నాగపాష, అడవి రాముడు, సాయిరాం గౌడ్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తలు, తల్లి కుమారుడు వేరువేరు వార్డులో పోటీ

### భర్తలు 15వ వార్డు నుండి, భార్యలు 4 వవార్డ్ నుండి పోటీ



**నేరేడుచర్ల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో వేరువేరు వార్డుల లో భార్యాభర్తలు తల్లి కుమారుడు పోటీ చేస్తున్నారు, 15వ వార్డు నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, నాలుగవ వార్డ్ నుండి ఆయన సతీమణి కొణతం మంజుల కాంగ్రెస్ పార్టీ నుండి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ 15వ వార్డు నుండి, ఆయన భార్య నాగండ్ల





ఇందువదన బి ఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారు, మూడవ వార్డు నుండి మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, ఆయన తల్లి దొండపాటి కాంతమ్మ (83) 8 వార్డ్ లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి బరిలో ఉన్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులలో మూడు కుటుంబాలకు చెందిన తల్లి కుమారుడు, భార్యాభర్తలు పోటీ చేస్తున్నడంతో పట్టణంలో వీరి గెలుపు పై ఆసక్తిపరమైన చర్చ జరుగుతుంది

# ఆర్ ఎల్ డి అభ్యర్థులను గెలిపించాలి



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** హుజూగర్ మున్సిపాలిటీ లో ఆర్ ఎల్ డి పార్టీ తరఫున పోటీ చేస్తున్న 21, 24 వ వార్డుల అభ్యర్థులు డాక్టర్ సోమగాని నరేందర్ గౌడ్, గుణగంటి నాగ రాజు లను గెలిపించాలని రాష్ట్రీ య లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు కపిలవాయి దిలీప్ కుమా ర్ కోరారు.గురువారం హుజూర్ నగర్ లో పార్టీ తరఫున పోటీ చేసిన ఇరువురిని ఆయన సత్క రించి అనంతరం మాట్లాడుతూ ప్రజల మద్దతుతో దీవెన లతో గెలిచి ఆర్ ఎల్ డి పార్టీ జెండా ను మున్సిపాలిటీలో ఎగరేయా లని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపా ధ్యక్షులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నర సింహారావు,అధికార ప్రతినిధి గౌర బీరప్ప, యూత్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్‌లకు సన్మానం

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:**
హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన, రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులను గురువారం ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని బూరుగడ్డ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన యరగాని రాధా నాగరాజు గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.గౌడ సర్పంచ్‌లు ఆదర్శ పాలన చూపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ ప్రముఖులు తల్వార్ సుమన్ గౌడ్,పంజాల జైహింద్ గౌడ్,నూతి శ్రీకాంత్ గౌడ్,జాజుల శ్రీనివాస్ గౌడ్,చెరుకు సుధాకర్ గౌడ్,పల్లె లక్ష్మణ్ గౌడ్,సుప్రజ హాస్పిటల్ ఎండీ విజయ్ గౌడ్,దేశగాని సాంబశివ గౌడ్, వట్టికూటి రామారావు గౌడ్,శ్రీకళ గౌడ్,గుండు రామాంజి గౌడ్, వివిధ గ్రామాల గౌడ్ కుల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి,



బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# కందిబండలో వైభవంగా పవలింపుసేవా మహోత్సవం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా గురువారం ఉయ్యాలసేవ, పవలింపుసేవా మహోత్సవ కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. 12 సేవలు 12 ప్రసాదముల మహానివేధన స్వామివారికి, అమ్మవారికి పుష్పాభిషేకములు, కుంకుమార్చనలు, మంగళ హారతులు, వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణి గోపిరెడ్డి ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవా చార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మి నర్సింహా చార్యులు, కేశవాచార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మివెంకటాచారి, దేశబోయిన లక్ష్మీ నారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కందిబండలో యూరియా కోసం రైతులు ధర్నా, రాస్తారోకో

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



మండలములోని కందిబండ గ్రామములో రైతులకు ఆన్లైన్లో బుక్ చేసినా, యాప్ బుక్ చేసినా యూరియా దొరకక గురువారం ప్రధానరహదారిపై రైతులంతా రాస్తారోకో ధర్నా ఆందోళన నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకొని కందిబండ రైతులకు యుద్ధ ప్రాతిపదికన యూరియా సరఫరా చేయించి పైర్లను, పంటలను కాపాడాలని రైతులంతా ముక్తకంఠముతో డిమాండ్ చేసారు.

# ఎన్నికల నిర్వహణ కార్యదర్శకంగా నిర్వహించాలి

### ఆర్డీవో కృష్ణారెడ్డి



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధి కారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ బూతు లెవల్ అధికారులు ఎన్నికల నిర్వహణ పార్టీలకతీతంగా,వరదర్శకంగా నిర్వహించాలని, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి ఓటర్ స్లిప్పు( జాబితా) వివరాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, తహసీల్దార్ అంజిరెడ్డి, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్స్ త్రిఫ్టు పథకం అమలు చేయాలి



**రాజాపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవా**

త్రిఫ్టు పథకం మే 2025 ముగిసిందని త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం వెంటనే ప్రారంభించాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ పద్మశాలీలు కోరారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి జిల్లా రాష్ట్ర నాయకులు గురువారం నాంపల్లి లోని హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ పాల్గొని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన చేనేత పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ రామయ్యర్ కి రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్,పవర్ లూమ్స్ త్రిఫ్టు పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసారు. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్టు పథకం మే 2025 ముగిసిందిని,త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం ప్రారంభించాలని కోరారు.త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8 డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16 జమ చేయుచున్నది. 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది.అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరారు .అదేవిధంగా తిశి లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని,ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించిందని,హ్యాండ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని, తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ నేత, నాయకులు గొట్టిపాముల సిద్ధిరాములు నేత, రేగొండ వెంకటేష్ నేత, గోలి కిరణ్ కుమార్ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## తపాస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయ ఆవరణలో తపాస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈఓ మంజుషారాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు బండ మంజుల, ప్రధాన కార్యదర్శి కట్టగూరి సైదులు, సంఘ బాధ్యులు సుభాషిని, శ్రీనివాస్, విజయ్ కుమార్ ,వీణ ,లక్ష్మణ్, ప్రశాంత్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సాప రాజేష్ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు సాప మల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ జింకల ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాప కిష్టయ్య, యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల వెంకటేష్ వార్డ్ సభ్యులు సాగర్ల ఎల్లేష్,బుద్ధి శ్రీశైలం, సాప మల్లేశం సాప లక్ష్మయ్య, శ్రీశైలం సిరిగిరి వెంకటేశం కూకుట్ల మల్లయ్య పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

**రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మున్సిపల్ ఎలక్షన్స్ ప్రచారం లో బాగంగా 2,3 వ వార్డుల అభ్యర్థులు పాపట్ల నరహరి , కోల కవెరివెంకటేశ్ కారు గుర్తు కు ఓటువేసి బారి మెజార్టీ గెలిపించాలని గురువారం మాజీ ఎమ్మెల్యే ..బూడిద బిక్షమయ్య గౌడ్ కోరారు. ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఇంచార్జి క్యామ మల్లేష్, కల్లూరు రామచంద్రారెడ్డి కర్రే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో సాధన చేస్తే జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగ గలరు



**ఆలేరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**

క్రీడాకారులు ప్రతిరోజు క్రమశిక్షణతో సాధన చేస్తే జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగవచ్చునని డీఈవో కందుల సత్యనారాయణ అన్నారు .గురువారం సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా ఆలేరు నియోజకవర్గస్థాయి క్రీడోత్సవాలను కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలను వృత్తిగా ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని క్రీడాకారులను సూచించారు .ఈ క్రీడల్లో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు రెండు మున్సిపాలిటీలకు చెందిన దాదాపు 650 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారని అన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుల వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ భేదరబోయిన కమలమ్మ ,మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి,పి ఈ టీ లు గడసంతల మధుసూదన్, మదానికి జోసెఫ్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారం ఆదాయం 14. 8 రూ లక్షలు..
## .. దేవాలయ ట్రస్ట్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...





**రాజాపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాజపేట మండలం చిన్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ హుండీ ఆదాయాన్ని నిర్వాహకులు గురువారం వివరించారు. వేలం పాటల ద్వారా 9 లక్షల రూపాయలు ఆదాయం రాగా హుండీ ద్వారా 5.8 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు, మొత్తం 12 లక్షల రూపాయల ఖర్చు అయ్యాయని వివరించారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం చిన్న మేడారం సంబంధించిన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ ట్రస్ట్ కమిటీ నూతనంగా ఎన్నిక జరిగిందని నిర్వాహకులు వివరించారు. గౌరవ అధ్యక్షు లు గా చింతల నర్సయ్య, అధ్యక్షులు/చైర్మన్ గా చింతల అంజయ్య, ఉపాధ్యక్షులు గా చింతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి గా చింతల సంపత్, కోశాధికారి గా గంధం కుమార్, కార్యదర్శి గా చింతల సరేందర్, సలహాదారు గా వానరసి కనకయ్య లను ఎన్నుకున్నట్టు చెప్పారు.

## గ్రామంలో మరమ్మత్తు పనులకు శ్రీకారం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త**

తుర్కపల్లిలో గ్రామ అభివృద్ధి మరమత్తు పనులకు సర్పంచ్ సోమల వెంకటేశం శ్రీకారం చుట్టారు. గ్రామంలో స్మశాన వాటిక వద్ద నీటి వినియోగం , గ్రామంలో ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం చేయించి ట్యాం కులకు పెయింట్స్, గ్రామపంచాయతీ భవనం మొత్తం పూర్తిస్థాయిలో పెయింట్స్ వేయించారు. గ్రామంలో వీధిలైట్లను పరిశీలించి లైట్లు లేని స్థలంలో లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సమస్యలకు గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ,వార్డు సభ్యులు, పాల్గొన్నారు

## పేకాట సావరం పై దాడి, నలుగురు వ్యక్తుల అరెస్ట్



**తుర్కపల్లి ,ఫిబ్రవరి 5 ప్రభాతవా ర్త**

మాదాపురం గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. గురువారం ఆయన వివరాలు తెలుపుతూ మాదాపురం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఉన్నాం న్న సమాచారం మేరకు సావరానికి వెళ్లి భూక్య మంగ్య, లకావత్ రమేష్, చిలుకూరి వెంకటేష్, యాట రవి లను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు .వారి వద్ద నుండి 9140 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా పేకాట ఆడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లయితే చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

## సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా రంగ నరేష్ గౌడ్

**రాజాపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**





రాజాపేట మండలం పాము కుంట గ్రామ సర్పంచి రంగ నరేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన రాష్ట్ర గౌడ్ సర్పంచులు, ఉపసర్పంచ్ ల అభినందన సత్కార కార్యక్రమంలో ఈ ఎంపిక జరిగింది. పంజాల జైహింద్ గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల గౌడ కులానికి చెందిన రాష్ట్ర నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్యులు హాజరయ్యారు. బీసీ జాతీయ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ తో పాటు పలువురు రంగ నరేష్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగ నరేష్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి తనకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## నేడు పి వో ఏపీఓలకు శిక్షణ...
## ఎన్నికల అధికారి, కమిషనర్ లింగస్వామి.

**.. రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో మూడు వార్డులు సమస్యాత్మకంగా గుర్తించినట్లు మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ గత ఎన్నికల్లో 5, 9,, 12 వ వార్డులు సమస్య ఆత్మకంగా గుర్తించినట్లు, ప్రస్తుత ఎన్నికల్లో పరిస్థితులను బేరీజు చేసి ప్రకటించనున్నట్లు చెప్పారు. మొత్తం 12 వార్డులలో 10వ వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 వార్డులలో ఈనెల 11వ తేదీన పోలింగ్ జరుగుతుందని అందుకోసం శుక్రవారం పీవో, ఏపీవో లకు మండల పరిషత్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ, ప్రత్యేక అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు లింగస్వామి చెప్పారు. మొత్తం 11 మంది పిఓ 11 మంది ఏపీవో 22 మందికి శిక్షణ ఉంటుందన్నారు. ప్రతి అభ్యర్థి లక్ష రూపాయల వరకు మాత్రమే ఖర్చు చేయాలని అందుకోసం ప్రత్యేక బుక్లెట్ ను కూడా అభ్యర్థులకు అందించినట్లు ఖర్చును బుక్ లెట్లలో పొందుపరచాలన్నారు. అభ్యర్థి వెంట 5000 రూపాయలు మాత్రమే ఉండాలని అంతకంటే ఎక్కువ ఉండకూడదని చెప్పారు.

## నమిలలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు..
## .. బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు....

**. రాజాపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాజాపేట మండలం నమిల గ్రామంలో బెల్ట్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. 24 గంటలు మందుబాబులకు మద్యాన్ని అందుబాటులో ఉంచుతూ యువతను మద్యానికి బానిసను చేశారు. దీంతో గ్రామంలో ఒగింత ఇబ్బందికర వాతావరణం నిత్యం నెలకొంటుంది. ఈ విషయం ఎక్సైజ్ పోలీసుల కు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడి మద్యం విక్రయాలతో కొన్ని అనవసరమైన తగాదాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేసి వారిపై కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాలకు ప్రోత్సాహం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 05 (ప్రభాత వార్త):**

అర్వపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహజ కాన్పులను ప్రోత్సహిస్తూ విజయవంతంగా నిర్వహిస్తున్నామని వైద్యుడు డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలనీ, సహజ ప్రసవం కోసం ప్రతిరోజూ ఉదయం-సాయంత్రం వ్యాయామాలు చేయడం అత్యంత అవసరమని సూచించారు. సహజ కాన్పు మహిళా ఆరోగ్యానికి ఎంతో మేలుకలిగిస్తుందని, ఆపరేషన్ ప్రసవాలతో పోలిస్తే అనారోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ సంవత్సరం కాలంలో ఇప్పటికే 20 సహజ ప్రసవాలు



విజయవంతంగా చేసినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న వైద్య సేవలను గర్భిణీలు, బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, నర్సింగ్ ఆఫీసర్ కలమ్మ, ఫార్మసీ ఆఫీసర్ అనూష పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు గురువారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు సంబంధిత గుత్తేదారుకు భవన నిర్మాణ పనులు నాణ్యతతో ఎక్కడా రాజీ



పడకుండా పనులు చేయాలని అవసరమైతే ఎక్కువమంది పని వారిని పెట్టి భవనాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్ తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# పోలీస్ సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలి

**నాగారం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

పోలీస్ సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు గురువారం మండల కేంద్రంలో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ స్టేషన్ డైరీ రికార్డులను పరిశీలించారు రౌడీ షీటర్ల కేసుల నేరాల నియంత్రణ కేసుల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాధితుడి ఇంటి వద్ద నుండే ఎఫ్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు బ్లూ కోర్ట్ విధులు పెట్రో కార్ విధులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్య నాయక్ తండాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పరిశీలన

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 05 (ప్రభాత వార్త):**



నాణ్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని అవాస గ్రామం పూర్య నాయక్ తండాలో సమ్మర్ యాక్షన్ ప్లానింగ్ కార్యక్రమం భాగంగా అధికారులు ఈరోజు బోర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపి, ఏఈ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి కావ్య, సర్పంచ్ కేలోతు కాంతమ్మ (హరిలాల్), ఉపసర్పంచ్ గుగులోతు రవి, కేలోతు హేమ్లా, మహేష్, నాగు తదితరులు పాల్గొన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు బోర్ల స్థితి, నీటి లభ్యత, అవసరమైన మరమ్మత్తులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆర్డీవో ప్రత్యేక పూజలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 05 (ప్రభాత వార్త):**



అర్వపల్లి శ్రీ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధవ్ రావు, ఎమ్మార్వో శ్రీకాంత్, ఆర్ ఐ రణధీర్ ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ధర్మకర్తలు జగ్రిపోతుల సోమయ్య, ఆకుల సోమయ్య, శ్రీధర్ రెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ చిలంచర్ల విద్యాసాగర్ రావు, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరబోయిన సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహారాజు, మామిడి రవి, మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**నూతనకల్..ఫిబ్రవరి 5 ప్రభాత వార్త**



.... గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీ లోని చెత్తను స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చూస్తానని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి రాగి చలమయ్య కారోబార్ నకిరేకంటి శంభయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులున్నారు

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



**నూతనకల్..ఫిబ్రవరి 5 ప్రభాత వార్త .**

.మండల కేంద్రంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో సునీత గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను పరిశీలించి హాజరు పట్టికను తనిఖీ చేశారు. కూలీలు రోజుకు రూ.307 వేతనం వచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు ఈసీ లక్ష్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల లింగయ్య యాదవ్ ఉపాధి కూలీలు రైతులు తదితరులున్నారు

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అండగా

## కుటుంబ భరోసా పథకం



**మోతె.. ఫిబ్రవరి 5 ప్రభాత వార్త.**

.రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్ల కోసం అమలు చేస్తున్న కుటుంబ భరోసా పథకం ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భద్రత కల్పిస్తుందని జిల్లా అధ్యక్షులు కూకట్ల లాలు అన్నారు. గురువారం మండలంలోని మామిల్లగూడెం గ్రామంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మోతె మండల ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మండల అధ్యక్షుడిగా వీరబోయిన ఎలమంచి, కార్యదర్శిగా కోట్ల సంజీవరెడ్డి, కోశాధికారిగా కాంపాటి మురళీధర్, ఉపాధ్యక్షుడిగా చాట్ల మధు, సహాయ కార్యదర్శిగా ధార ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు వీరబోయిన ఎలమంచి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు, సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా టౌన్ అధ్యక్షులు కొక్కుల శేఖర్, టౌన్ కోశాధికారి శంకర్ కుటుంబ భరోసా ఇంచార్జ రవి, జిల్లా కోశాధికారి బండారు లాలు, వేముల కృష్ణ, నవిలే లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

ప్రజల్లో నమ్మకం కల్పించడానికి తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు గురువారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నాగారం సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 11వ తేదీన మున్సిపాలిటీ ఎన్నికల జరగనున్న సందర్భంగా స్థానిక పౌరుల్లో ఓటర్లలో భద్రతాభావం కల్పించడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ద్వారా కాలనీలలో గల్లీలలో పౌరులకు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. ఎన్నికల రోజు ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవడం కోసం పోలీస్ శాఖ పూర్తి రక్షణ భద్రత కల్పిస్తుందని చెప్పారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని కోరారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి అర్వపల్లి నాగారం ఎస్ఐలు వెంకటరెడ్డి సైదులు చిరంజీవి సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 4వ వార్డు అభివృద్ధికై వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించండి

పోచంపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త:



4వ వార్డు అభివృద్ధికై సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.గురువారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పోచంపల్లి పట్టణంలోని నాలుగవ వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ పాల్గొని మాట్లాడుతూ..... ఇప్పటివరకు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎటు మున్సిపల్ పట్టణాలను ఏలిన పార్టీలు అభివృద్ధి మార్చి మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ, విద్యా పరిరక్షణ, గృహ నిర్మాణము, రవాణా, మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపైనే ఉంటుందని తేల్చి చెప్పారని కానీ అధికారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలాయని విమర్శించారు. పోచంపల్లి పట్టణం అభివృద్ధిలో ఆమడ దూరం ఉందని అన్నారు. పట్టణంలో ఏ వార్డు చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు, వీధి లైట్లు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. ప్రధానంగా నాలుగో వార్డులో ఎక్కువ శాతం దళితులు, పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి, మురికి కాలువలు, సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని ఇవి పరిష్కారం కావాలంటే ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరినే వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు పోన్నమోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, గుర్ర బాలయ్య, నల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకు శివ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట ,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం శివ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాదిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, సీనియర్ నాయకులు జినుకుల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, గుత్త నర్సిరెడ్డి ,ఎండి నాసర్, గోదాసు శ్రీమన్నారాయణ, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, పున్న అమరేందర్, బత్తులనవీన్ ,మహమ్మద్ జానీ, యమ్ డి ఆజార్, కొమ్ము రామస్వామి, గొలుసు ప్రసాద్, కొమ్ము శేఖర్ ,బొడ్డు సైదులు, మినుముల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లి మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:



వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో పోచంపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని 11 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుడికల రామ్ నర్సింహ అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని 11 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకున్నది, అనంతరం 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుడికాల రామ్ నర్సింహ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉంటుందని చేనేత కార్మికులకు చేయూతనిస్తూ అనేక పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి మరిన్ని సంక్షేమ ఫలాలను అందుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్, సూరపల్లి రమేష్, కర్నాటి బాలరాజ్, వేముల పాండు, సూరపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

# ఒకసారి ఆలోచించండి అభివృద్ధి చేస్తా..

పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:



ఒకసారి ఆలోచించి ఓటు వేస్తే అభివృద్ధి చేస్తానని 7వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంగళపల్లి లావణ్య అన్నారు,గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఏడో వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా ముందుకు దూసుకెళ్తుంది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో 7వ వార్డు అభివృద్ధి చేయడానికి మంచి అవకాశం అని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లకు 7వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంగళపల్లి లావణ్య తెలిపారు, ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్,మక్తల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులును గెలిపించి అభివృద్ధికి పాటుపడాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారంభువనగిరి పట్టణంలో మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా 6,7,17,18,34,35వ వార్డుల లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థులు జంగిడి వినోద్ కుమార్, కుక్క దువ్వ పద్మసోమయ్య, పిట్టల బాలరాజు, తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, రాచమల్ల రమేష్, సరిగడ రాజ్యలక్ష్మి ్మ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గెలుపే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## చౌటుప్పల్ వార్త



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా.



తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కందుకూరి లక్ష్మయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ అన్నారు గురువారంనాడు కోటిలింగాల కాలనీలోని గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరి లక్ష్మయ్యను గెలిపిస్తే మూడో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా వీధులలో అన్ని బజార్లను సిసి రోడ్లుగా మార్చి ఏ వీధికి వెళ్ళిన సిసి రోడ్లే దర్శనం ఇచ్చే విధంగా చేస్తానన్నారు సిసి రోడ్లతో పాటు అన్ని వీధులలో డ్రైనేజీలు ఏర్పాటు చేపిస్తానని ఆయన వారు చెప్పారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు భువనగిరి పార్లమెంటు సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి మన జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో తిరుమలగిరి మున్సిపాలిటీ తో పాటు మూడో వార్డులో మున్సిపాలిటీలోనే ఆదర్శవార్డుగా తీర్చిదిద్దామని వారన్నారు దాదాపు 500 మందితో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇల్లు తిరుగుతూ ఓట్లు అడిగారు ఏ సమస్య వచ్చినా నీ నుండి పరిష్కరిస్తానని అభ్యర్థి లక్ష్మయ్య ళ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి సన్నబియ్యం అర్హులైన వారికి రేషన్ కార్డు ఇచ్చిన ప్రభుత్వం అంటే కాంగ్రెస్ అని గుర్తు చేశారు సుందరయ్య కాలనీలో ఇంటి నెంబర్ లేని వారికి నేను వార్డ్ మెంబర్ గా గెలిచిన తర్వాత ప్రతి ఇంటికి నెంబర్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అన్నమాట ప్రకారం నిలబడకపోతే కౌన్సిలర్గా రాజీనామా కైనా సిద్ధమే అని ఆయన అన్నారు అందుకే మూడోవాడు అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకండి ఆలోచించి ఓటేయండి

పోచంపల్లి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త:



మున్సిపల్ కేంద్రంలో నాలుగో వార్డు అభివృద్ధికి గతంలో ఎంతో గాను కృషి చేశానని ఎవరైనా మీ దగ్గరికి వస్తే డబ్బు ఇస్తే తీసుకోండి ఆలోచించి ఓటేయండి అని 4 వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి పెద్దల చక్రపాణి అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డు బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా పెద్దల చక్రపాణి మాట్లాడుతూ.... గతంలో ఎంపీటీసీ, కౌన్సిలర్ గా పనిచేసిన సమయంలో వార్డు అభివృద్ధికి ఎంతో గాను కృషి చేశానని నాలుగో వార్డుకు సంబంధించిన సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులు, ఎల్ ఓ సి చెక్కులు లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి అందించాలని మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో మరొకసారి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.

# వివిధ యజమాన్యాల కింద పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేయాలి

ప్రభుత్వ వైద్యులు నూటికి నూరు శాతం అంకితభావంతో పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 5** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగుల సమస్యలను గుర్తించి వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఉద్దేశించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల అధిపతులతో సమన్వయ సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నల్గొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసేందుకు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా నే గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మూడు ప్రధాన విభాగాల అధిపతులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల ద్వారా డాక్టర్లు అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, అయితే ఇంకా బాధ్యతతో చేయడం ద్వారా ఇంకా మంచి సేవలు అందించవచ్చని అన్నారు. వైద్యులకు ఎదురయ్యే సవాళ్లను గుర్తించి వాటిని ఎలా పరిష్కరించాలో ఆలోచించా లన్నారు. ఇందుకుగాను ఇలాంటి సమన్వయ సమావేశాలు బాగా ఉపయోగపడతాయని తెలిపారు. మెరుగైన సేవలు అందించడానికి గాను ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను భర్తీ చేయడం, సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవడం, తద్వారా, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మెలిగే పద్ధతి, బాధ్యత ఇవన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు ఇంకా నమ్మకాన్ని పెంచుతాయన్నారు. ప్రభుత్వ వైద్యులు నూటికి నూరు శాతం అంకితభావంతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించవచ్చని, ముఖ్యంగా ప్రాథమిక వైద్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల వైద్యులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తే ఉత్తమ సేవలు అందించవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల నుండి ప్రోటోకాల్ ప్రకారమే రిఫరల్ కేసులను పంపించాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాథ్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, నల్గొండ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జె .సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన సూపరింటిండెంట్ నేత నరసింహారావు, సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశాని ఉమ్మడి నల్గొండ జిల్లా పిహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల అధిపతులు హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

నల్లగొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పురపాలిక పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం నల్లగొండలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల కొసారి జరిగే మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. పార్టీలను చూసి కాకుండా మీకు స్థానికంగా అందుబాటులో ఉండేవారిని, సమస్యలు పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజ్, మంచి నీరు, పారిశుధ్యం, విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో, అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని తెలిపారు. ఓటు విలువైనది అని చెబుతూ దానిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల్లోఎవరికి ఓటు వేయడం ఇష్టం లేకుంటే నోటా కు ఓటు వేయాలన్నారు. అంతేకాని ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకుండా ఉండొద్దని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటునందున ఓటర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. వృద్ధులకు, వికలాంగులకు , మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని




కోరారు. మున్సిపాలిటీలలో మహిళా ఓటర్లు, యువత ఓట్లు ఎక్కువ ఉన్నాయని వివరిస్తూ అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. కొన్ని మున్సిపాలిటీలలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డుల్లో ప్రజలు ఎన్నికలు నిర్వహించాలని పెట్టాలని రోడ్డు మీదకు రావడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా ఓట్ల ద్వారా అభ్యర్థిని ఎన్నుకుంటామని తెలిపారు. విద్య వంతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ఓటరు గెలుపొందాలని కోరారు. ఈ సమావేశంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుధారాణి, దేవరగట్టు నాగలక్ష్మీరెడ్డి, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సలహాదారు కోట్ల రామలింగయ్య, ప్రొఫెసర్ కోటయ్య, నేలపట్ల సత్యనారాయణ, కొంపల్లి రమేష్, మర్రి గణేష్, తలారి ఉపేందర్ , శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు శ్రేయస్సు కోరుతూ నల్లగొండకు చేరుకున్న సైకిల్ యాత్ర

నల్లగొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

రైతు శ్రేయస్సు కోరుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి గ్రామపంచాయతీ పరిధిలోని బాల్య నాయక్ తండ చెందిన బానోతు నితిన్ నాయక్ అనే సైకిల్ యాత్ర గురువారం నల్లగొండకు చేరుకుంది. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం రైతులు బాగుండాలి సరైన గిట్టుబాటు ధర లభించాలని, సనాతన ధర్మం అందరూ పాటించాలి. కులాల మధ్య మతాల మధ్య ప్రాంతాల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు రావద్దని ముఖ్య ఉద్దేశంతో ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందని యువకుడు తెలిపాడు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదని, అమ్మ నాన్న నిరుపేద కుటుంబం అని, అయినా దృఢ సంకల్పంతో దేశములో ఉన్న 12 జ్యోతిర్లింగాలు ఆనందించడం జరిగింది. రైతు బాగుంటే దేశం బాగుంటుంది దేశం బాగుంటే అందరూ బాగుంటారు జై జవాన్ జై కిసాన్ అన్నదే తన ముఖ్య నినాదం అని తెలిపారు.



## నల్లగొండ వార్త

# తిప్పర్తిలో వ్యవసాయ యంత్రాలు పంపిణీ

నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్

పాశం రామ్ రెడ్డి



**తిప్పర్తి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** రైతం గానికి ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ యంత్రాలను నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకుర్ రమేష్ తో కలిసి మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్ లు రైతులకు తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో రైతులకు యంత్రాలను ఇవ్వలేదని కాంగ్రెస్ వచ్చాకే ఇస్తుందని తెలిపారు. ఈ యంత్రాల వల్ల శ్రమ మరియు సమయం హాజరవుతుందని మానవ శ్రమ పశువుల అవసరాన్ని తగ్గించి పనులను తక్కువ సమయం లో పూర్తి చేస్తుందని అన్నారు. యంత్రాల వల్ల వ్యవసాయ పనులు వేగంగా సమర్థవంతంగా జరిగి దిగుబడి పెరుగుతుందని తెలిపారు వ్యవసాయ పనులను సులభతరం చేయడం అందుకు ఉత్పాదికతను పెంచడానికి ట్రాక్టర్లు యంత్రాలు వంటి యాంత్రిక పరికరాలను ఉపయోగించడం ఇది శ్రమను తగ్గించే సమయాన్ని ఆదా చేసి తక్కువ భూమి ఉన్న రైతులకు కూడా మేలు చేస్తుందని దీనికోసం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ప్రతి ఒక్క రైతు చదివినను చేసుకోవాలని కోరారు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో రైతులకు రైతు భరోసా నిధులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల కోడ్ ఉండడంతో కొంత ఆలస్యం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్ ఏఈఓ సంతోషి. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్. పాశంసంపత్ రెడ్డి. జాకటి మోష. బత్తిని మట్టయ్య .కిన్నెర అంజయ్య . పల్లె ఎల్లయ్య ఆదిమూలం ప్రశాంత్. తుమ్మల నాగరాజు. బద్ధం సైదులు. మహమ్మద్ బాబర్.

# బిఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

ఐదుగురు పార్టీ నేతల బహిష్కరణ

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ వెల్లడి



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్న ఐదుగురు పార్టీ నేతలపై చర్యలు తీసుకుంటూ పట్టణ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నందున ఐదుగురు ఆయా వార్డులకు సంబంధించిన వారిపై బహిష్కరణ వేటు పడింది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ కు చెందిన బొజ్జ సైదులు, 14వ డివిజన్ చెందిన పీపంగి కిరణ్, 19వ డివిజన్ కు చెందిన కొంగర సైదులు, 35వ డివిజన్ చెందిన సిలివేరు నాగరాజు, 31వ డివిజనల్ చెందిన వీరమల్ల భాస్కర్ లను బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కానీ ఆ తర్వాత కానీ నేటి నుండి వీరికి బిఆర్ఎస్ పార్టీతో ఎటువంటి సంబంధం ఉండబోదని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తూ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతున్న కారణంగానే నాయకత్వం ఆదేశానుసారం ఐదుగురు ఆయా డివిజన్ కు చెందిన సదరు నాయకులపై బహిష్కరణ వేటు వేయడం జరిగిందని వివరించారు.

# ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : పదవ తరగతి వార్షిక ఫలితాలలో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ 10వ తరగతి జరుగు వార్షిక పరీక్షలు ఫలితాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వము మెనూలో మార్పులు చేసి మంచి ఆహారము అందిస్తున్నందువలన మరియు కాస్మెటిక్ చార్జీలు కూడా పెంచి విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందువలన, సంక్షేమ అధికారులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని అవసరమైతే హార్డ్ వర్క్ చేయించాలని, పరీక్షలు పూర్తయ్యే వరకు ఏ విద్యార్థిని కూడా మధ్యలో గ్యాప్ రానివకుండా ఏకాగ్రతతో గుర్తుండిపోయేలా ప్రతిరోజు ఒక పాఠ్యాంశాన్ని మూడు సార్లు చదివించాలని, ముఖ్యమైన పదాలను గుర్తించుకునే విధంగా పరీక్ష విధానంలో ఫోకస్ పెట్టి చదివించాలని, అవసరమైతే మరల ఫ్రెష్ గా రివిజన్ చేయించాలని, మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయించాలని, ప్రతి హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థులు చదివే పాఠశాలకు వెళ్లి సబ్జెక్ట్ టీచర్ లేదా ప్రిన్సిపాల్ ద్వారా ప్రతి విద్యార్థి ఫీడ్బ్యాక్ తీసుకొని చదువులలో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు, ట్యూటర్ ద్వారా అవసరమైతే గ్రూపు తయారు చేసి గ్రూపు స్టడీ చేయించాలని, ప్రతి పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 70 శాతం మార్కులతో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని, ఫలితాల్లో వెనుకబడిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయు లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని, ప్రతి ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, సంక్షేమ హాస్టల్ అధికారులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సూర్యాపేట జిల్లాను పదవ తరగతి వార్షిక ఫలితాలలో ప్రథమ స్థానంలో ఉంచాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు దయానంద్ రాణి, శంకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల వైకుంఠధామం

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
చిమ్మచీకటిలో అంత్యక్రియలు
మోత్కూర్ పాలకుల వైఫల్యం
బహిర్గతంపాముల మధ్య చివరి చూపు.
. ప్రజల ప్రాణాలతో చెలగాటం




గుండాల (మోత్కూర్), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:





మోత్కూర్ మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యాల పేరిట కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన వైకుంఠధామం నేడు అధికారుల నిర్లక్ష్యానికి బలై నిర్వీర్యంగా మారింది. ఏడాది కాలంగా నిర్వహణ లేకపోవడంతో పిచ్చి మొక్కలు, చెత్తకుప్పలు, ముళ్ల పొదలతో నిండిపోయిన ఈ స్మశానం భయానకంగా మారింది.గత ప్రభుత్వ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన వైకుంఠధామం ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పాలకుల వైఫల్యం బహిర్గతమవుతోంది.వైకుంఠధామం లోపల అడుగుపెడితే ఎటు చూసినా చెత్తాచెదారం, ముళ్ల పొదలే దర్శనమిస్తున్నాయి. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యంతో విశ్రాంతి గదుల చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి, అంత్యక్రియలకు వచ్చే బంధువులు కూర్చోవడానికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం తాగునీటి సౌకర్యం లేకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. స్నానాల కోసం కూడా సరైన వసతులు లేని దుస్థితి నెలకొంది.లోపలి భాగంలో కొంత మేరకు సిసి రోడ్డు వేసినప్పటికీ, దహన గద్దెల చుట్టూ సిసి నిర్మాణం చేయకపోవడంతో అక్కడ పెరిగిన ముళ్ల చెట్లు తలకొరివి పెట్టే సమయంలో తీవ్ర అవరోధాలుగా మారుతున్నాయి. నిర్వహణ బాధ్యత వహించాల్సిన సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండటంతో కోటి రూపాయల నిర్మాణం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అన్నింటికంటే ఆందోళన కలిగించే విషయం రాత్రి వేళల్లో కనీస విద్యుత్ సౌకర్యం కూడా లేకపోవడమే. చిమ్మచీకటిలో అంత్యక్రియలు నిర్వహించాల్సి రావడంతో పాములు తిరుగుతున్నాయనే భయంతో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. చివరి చూపుకైనా వెలుగు లేని పాలన ఇదేనా?" అంటూ పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇలా దారుణంగా ఉండటంతో మున్సిపల్ అధికారుల పనితీరు తీవ్ర విమర్శలకు లోనవుతోంది. ఓటు వేయాలని కోరే నాయకులు కనీసం స్మశాన వాటికలో సౌకర్యాలు కూడా కల్పించలేరా? అని స్థానికులు నిలదీస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రత చర్యలు చేపట్టాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని మోత్కూర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ నిర్లక్ష్యానికి రాబోయే ఎన్నికల్లో గట్టి బుద్ధి చెబుతామని ఓటర్లు హెచ్చరిస్తున్నారు.



## సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్, పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సూర్యాపేట శివారు లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్, పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, ఇ క్లాస్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారుచేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు, వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి తరగతి గదులను పరిశీలించి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో మాట్లాడారు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నా రు. హాస్టల్ భవనంలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ లు ఐ.నీలా, అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్‌కు 68 డ్యూయల్ డెస్క్ బెంచీల అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి సరిపడా బెంచీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కామినేని దుర్గాకుమార్ స్పందించారు. గురువారం ఆయన సొంత నిధులు రూ.4.50 లక్షలతో కొనుగోలు చేసిన 68 డ్యూయల్ డెస్క్ బెంచీలను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదుల్లో సౌకర్యవంతంగా కూర్చునేందుకు డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం కామినేని దుర్గాకుమార్‌ను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, ఉపసర్పంచ్ ఒర్పు సైదులు, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి, ఏర్పుల నరసింహ, అజిత్ రెడ్డి, నీలకంఠం నరేష్, నీలకంఠం లింగస్వామి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తాటి చంద్రమౌళి, చేకూరి గణేష్, గంట్ల తిరుమల్ రెడ్డి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బచ్చు లుకేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన వార్డు సభ్యుడు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని 9వ వార్డు పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక వార్డు సభ్యుడు పెర్క నాగరాజు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మూత్రశాలలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల గురించి ప్రధానోపాధ్యాయులు రఘును అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఒక విద్యా వాలంటరీ అవసరం ఉందని, విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని వార్డు సభ్యుడు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలిమేర దశరథ, వలిగొండ సురేష్, పెర్క కుమార్, హెచ్. సైదులు, పెర్క రోజా, దేశపాక నరేష్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట...



**చింతపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:(**

గామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రజా బాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఏఈ మురళి కృష్ణ అన్నారు. గురువారం హరిజనపురం గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈ గ్రామంలోని పలు విద్యుత్ నియంత్రికలు, స్తంభాలను పరిశీలించారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ సమస్యలను తెలుసుకొని త్వరిగతన సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ తంగేళ్ల రామకృష్ణ గ్రామంలో ఉన్న లోఓల్టేజ్ సమస్యను ఏఈ దృష్టికి తీసుకెళ్లగా, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు లేదా అదనపు పోల్స్ ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని అలాగే తుప్పు పట్టిన స్తంభాలను మార్చాలని ప్రజలు కోరారు. ఇంటి పన్ను రశీదులు ఉన్న వారికి త్వరితగతిన కొత్త విద్యుత్ మీటర్లు మంజూరుచేసే ప్రక్రియపై గ్రామ ప్రజలకు విద్యుత్తు అధికారులు అవగాహన కల్పించారు. విద్యుత్ తీగల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు, విద్యుత్ ఆదా చేసే పద్ధతుల గురించి సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మణిపాల్, వార్డు మెంబర్లు, విద్యుత్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ..మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై



## కార్మికవర్గం పోరాటానికి సిద్ధం కావాలి

**చండూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలతో మోడీ మెడలు వంచుతామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రం సమ్మె బులిటెన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చంద్రమోళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలలో 29చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేయడందుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాదెపాక మరియమ్మ, సులోచన, డ్రైవర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి

# యూరియాను తమకే అందించాలని ధర్నా

**మునగాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**

తమ సొసైటీ పరిధిలోని యూరియాను సొసైటీ పరిధి అయిదు గ్రామాల రైతులకు అందించాలని రైతులు ఆకుపాముల సొసైటీ ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుపాముల సహకార సంఘంలో ఉదయం 9:30 గంటల కు 444 బస్తాల యూరియా కు మునగాల మండలంలోని రైతులతో పాటు, ఇతర మండలాల రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకున్నారు. ఆకుపాముల సొసైటీ పరిధిలోని రైతులు కేవలం వాళ్ళ సంఘం పరిధిలోని 5 గ్రామాల రైతులకు మాత్రమే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునగాల మండలంలోని ఇతర గ్రామాల రైతులకు గానీ, ఇతర మండలాల్లోని రైతులకు గానీ యూరియా ఇవ్వద్దని గొడవ చేస్తూ యూరియా పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగింది. వ్యవసాయ శాఖ సిబ్బంది దాదాపుగా మధ్యాహ్నం 3 గంటల వరకు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి,



యూరియా యాప్, పంపిణీ విధి విధానాలన్నీ వివరించినా రైతులు ఒప్పుకోలేదు. చివరకు ఆకుపాముల సంఘం పరిధిలోని రైతులంతా కలిసి ఈసారి వచ్చే లోడ్ లను కేవలం ఆ సంఘ పరిధిలోని 5 గ్రామాల రైతులకు మాత్రమే బుక్ చేసుకుని తీసుకోవాలని, ఆన్లైన్ లో బుక్ చేసి అందించాలన్నారు. మునగాల మండలంలోని ఇతర గ్రామాలలో రైతులు ఇతర మండలాల్లోని రైతులు యూరియా బుక్ చేసినట్లయితే వాళ్లకి ఇవ్వకుండా, వెనక్కి పంపాలని తీర్మానం చేశారు. యూరియా పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు శుక్రవారం తాడ్వాయి సహకార సంఘంలో పంపిణీ చేసే యూరియాను ఆ తాడ్వాయి సంఘ పరిధిలోని గ్రామాల రైతులకు మాత్రమే ఇవ్వాలని, మునగాల మండలం లోని ఇతర గ్రామాల రైతులకు, ఇతర మండలాల రైతులకు ఇవ్వకుండా చూసుకోవాలని రైతులు వ్యవసాయ అధికారి బి రాజును కోరారు.

## దిగజారుడు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి.

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త:.**

అహింసా మార్గం ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు సాధించిన తెలంగాణ స్వాప్నికుడు కెసిఆర్ తెలంగాణ జాతిపిత అనడంలో ఎలాంటి సందేహం లేదని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం జరిగిన గూడూరు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి తమ స్థాయిని మరిచి దిగజారుడు రాజకీయాలకు తెర లేపారని అది ఆయన విజ్ఞతకే వదిలి వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను తమ పార్టీ ఖండిస్తుందని, భాస్కర రావు పై చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు. భాస్కరరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఖమ్మం జిల్లా వ్యక్తి అయినప్పటికీ పల్నాడు కు చెందిన వ్యక్తి బత్తుల లక్ష్మారెడ్డి కాదా? భాస్కర రావు నీ ఖమ్మం పంపిస్తే, ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ని పల్నాడు పంపించాల్నా అన్నారు. బారాస అధినేత కేసీఆర్ తెలంగాణ సాధించకుంటే ఈరోజు నువ్వు ముఖ్యమంత్రివి అయ్యే వాడివా అని రేవంత్ రెడ్డికి పరోక్షంగా చురకలంటించారు. పైరవీలు బ్లాక్ మెయిల్ అంటూ అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్న సీఎం ప్రజల్లో తమ విలువ



తగ్గించుకోవద్దన్నారు. కాంగ్రెస్ రెండేళ్లపాలన లో జరిగిన అభివృద్ధి ఏమి లేదని, పట్టణ మున్సిపాలిటీ ఎంత బారాసహాయంలోనే జరిగిందన్నారు. పట్టణ ప్రజలను మభ్యపెట్టి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు దొబ్బే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మిర్యాలగూడ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర యువనేత నల్లమోతు సిద్ధార్థ, ఏఎంసీ మాజీ చైర్మన్ సంపత్ కుమార్, మాజీవైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు నాగార్జున చారి, నాయకులు హాథిరాం నాయక్, మల్లేష్ గౌడ్, చిర్ర మల్లయ్య యాదవ్, సర్పంచ్ పుట్టల సందీప్, ప్రకాష్ నాయక్ తదితరులున్నారు.

## చిన్న మేడారం జాతర నిర్వహణపై సీఐ మండిపాటు

**రాజాపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

రాజాపేట మండలం చిన్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పట్ల నిర్వాహకుల వ్యవహార తీరుపై యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్ మండిపడ్డారు. గురువారం రాజాపేటకు వచ్చిన సందర్భంగా ఆయన నిర్వాహకుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భక్తులకు, అధికారులకు పోలీసులకు ఇబ్బంది కలిగే విధంగా జాతర నిర్వాహకులు వ్యవహరించారని అన్నారు.

## 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది

**ఆలేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపాలిటీలో 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని డిసిసి అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.. గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు

## జయముఖి కళాశాలలో రక్తదాన శిబిరం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

స్థానిక జయముఖి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజికల్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల జాయింట్ సెక్రటరీ టివిఆర్ఎన్ రెడ్డి, ట్రెజరర్ శంకర్‌రెడ్డి, రెడ్ క్రాస్ అండ్ లయన్స్ క్లబ్ హన్మకొండ రమేష్, ప్రభాకర్, కృష్ణ మూర్తి, పురుషోత్తంలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మహత్తరమైన సామాజిక సేవ అని విద్యార్థులకు సూచించారు. రక్తదానం ప్రాణదానం అని, యువత సామాజిక బాధ్యతగా రక్తదానంలో పాల్గొనాలని కోరారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు శిబిర నిర్వహణకు సహకరించి, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేయగలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని యాజమాన్యం పేర్కొంది ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తం సుమారు 250 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ రావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి, అనిల్, ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు డీన్ అఫ్ అకాడమిక్ ఎండి హమ్మద్ పాషా, వివిధ విభాగల ఆధిపతులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్, సందీప్, రెడ్ క్రాస్ సొసైటీ ఎంప్లాయిస్, లయన్ క్లబ్ సభ్యులు వైద్యులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఆందోళన పడవద్దు

**దుగ్గొండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

రైతులు యూరియా కోసం ఆందోళన పడవద్దని ఏడిఏ దామోదర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూమిున్న ప్రతి రైతు యూరియా కోసం యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చున్నారు. రైతులు ఇంటివద్ద ఉండి సమయం వృధా చేయకుండా యాప్‌తో త్వరతా నమోదు చేసుకోవచ్చున్నారు. గతంలో వ్యవసాయ పనులు వదిలి యూరియా బస్తాల కోసం గంట త్వరబడి లైన్‌లో నిలబడి తీసుకునేవారన్నారు.

## 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధికమేలతో గెలిపించాలి.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులోని ఈదులపరే తండా,రావులబండ తండాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కన్నెబోయిన లింగమల్లు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నక్క దయా యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర నర్సయ్య,కన్నెబోయిన వెంకన్న,కన్నెబోయిన సోమల్లు, యాకుబ్,గూగులోతు రాంసిగ్ నాయక్,పూర్య నాయక్,వేల్పుల లింగన్న,కన్నెబోయిన లింగయ్య, చిరబోయిన అరవింద్,కిషన్ నాయక్,రమేష్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి మున్సిపల్ ప్రచారంలో అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 05 (ప్రభాత వార్త):**



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలోని మాలిపురం 6వ వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి కేశిడి కవిత వెంకటరెడ్డి గెలుపు కోసం వార్డు ఇంచార్జ్ అర్వపల్లి సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్ నేతృత్వంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో స్థానిక సమస్యలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ బైరబోయిన సైదులు, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బైరబోయిన మహారాజు, వార్డు సభ్యులు సాయిని వీరస్వామి, మెడి సంపత్, లింగంపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మధుచారి, అనగందుల నాగరాజు, కుంభం రాజు, బైరబోయిన వేణుగోపాల్, ఆతుకూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా.

**పూలమ్మ. తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ 4వార్డు అభ్యర్థి ముద్ర బోయిన పూలమ్మ చెయ్యి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి 4వార్డు అభివృద్ధికి కోసం పాదుపడాలని ఆమె అన్నారు. ఇప్పటికే సిసి రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పూర్తవుతాయన్నారు అదేగాక ప్రతి బజారులో సిసి రోడ్లు తో పాటు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయిస్తానని ఆమె అన్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మరియు భువనగిరి పార్లమెంటు సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారాలతో నాలుగో వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ఒక అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటానని ఆమె చెప్పారు ఈనెల 11న జరిగే ఎన్నికలలో చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి కొండల్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ శాతవాహనరావు దుప్పెల్లి అబ్బాస్ రామాంజనేయులు గోపాల్ రెడ్డి రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చూపిస్తా.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థి చిలుక వెన్నెల అంజి చెయ్యి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి 8వార్డు అభివృద్ధికి కోసం పాడుపడాలని ఆమె అన్నారు. ఇప్పటికే సిసి రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పూర్తవుతాయన్నారు అదేగాక ప్రతి బజారులో సిసి రోడ్లు తో పాటు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయిస్తానని ఆమె అన్నారు అనంతరం మెయిన్ రోడ్డు నుండి స్కూలు వరకు సిసి తోపాటు సపరేట్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మరియు భువనగిరి పార్లమెంటు సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారాలతో 8వ వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె అన్నారు ఒక అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటానని ఆమె చెప్పారు ఈనెల 11న జరిగే ఎన్నికలలో చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



ఈనెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా గురువారం నాడు ఒకట వ వార్డు నెల్లిబండ తండా లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మూల రజిని రాజు రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ కోరారు. మూల రజిని రాజు రెడ్డి తలపైన సద్ది బువ్వ పెట్టుకొని ఓటు అడుగుతుంటే రెడ్డి బిడ్డ అయినా మన బంజారా గిరిజన బిడ్డ లాగా కలిసిపోయారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదోళ్ల గిరిజన పార్టీ గిరిజన తండాల్లో ఇల్లు కట్టిన మంటే ఇందిరమ్మ ఇల్లు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లు ఎరోజు మోసపోలేదని అన్నారు. ఈ సందర్భంగా నిలిబండ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో ఏ సమస్యకైనా పరిష్కారమై మూల రజిని రాజు రెడ్డి ఆపత్ బాంధవుడు లాగా ఉంటారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ రాములు నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్రు నాయక్, సంత్ సేవలల్ మండల కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, నాయకులు వీరు నాయక్, శ్రీనివాస్, లకు పతి, గిరిజన సోదర సోదరీమణులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

ఈనెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా గురువారం నాడు ఒకట వ వార్డు నెల్లిబండ తండా లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మూల రజిని రాజు రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ కోరారు. మూల రజిని రాజు రెడ్డి తలపైన సద్ది బువ్వ పెట్టుకొని ఓటు అడుగుతుంటే రెడ్డి బిడ్డ అయినా మన బంజారా గిరిజన బిడ్డ లాగా కలిసిపోయారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదోళ్ల గిరిజన పార్టీ గిరిజన తండాల్లో ఇల్లు కట్టిన మంటే ఇందిరమ్మ ఇల్లు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లు ఎరోజు మోసపోలేదని అన్నారు. ఈ సందర్భంగా నిలిబండ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో ఏ సమస్యకైనా పరిష్కారమై మూల రజిని రాజు రెడ్డి ఆపత్ బాంధవుడు లాగా ఉంటారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ రాములు నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్రు నాయక్, సంత్ సేవలల్ మండల కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, నాయకులు వీరు నాయక్, శ్రీనివాస్, లకు పతి, గిరిజన సోదర సోదరీమణులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అనుకూలమైన ప్రదేశం ఎక్స్ రోడ్ అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యాలయాన్ని ఇక్కడ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ నెల 11న జరగబోయే తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలలో 15 వార్డులకు 15 వాడు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ తెలుసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన సూచించారు తిరుమలగిరి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని అన్నారు తిరుమలగిరి మున్సిపాలిటీ అందరి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ దుంపల కృష్ణారెడ్డి మూల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గుర్రంపోడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**



గుర్రంపోడు మండలంలోని ముల్కలపల్లి లో నివాసం ఉంటూ గత 25 సంవత్సరాల నుండి పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్రులుగా రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ పశుసంవర్ధక శాఖ సిబ్బందితోపాటు ప్రతి ఒక్క కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అర్థాంతరంగా గుండెపోటుతో చనిపోయిన గోపాలమిత్ర ఎస్.కె బురాన్, వారి కుటుంబ సభ్యులకు శాఖ ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం 10000 ఆర్థిక సాయం చేయడం జరిగింది, వారి కుటుంబ సభ్యులకి పశుసంవర్ధక శాఖలో కారుణ్య నియామకం ద్వారా అవకాశం కల్పించాలని జిల్లా అధ్యక్షులు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంల శంభులింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి నూక మల్లేష్ ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ ,జిల్లా కోశాధికారి సురేష్, సహాయ కార్యదర్శి కదిరే జానయ్య ,కమిటీ మెంబర్లు మధు ,వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు కీలకం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

మున్సిపల్ఎన్నికల నిర్వహణ ప్రిసైడింగ్ అధికారుల విధులు కీలకమని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గాజర్ల రమేష్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం లోని కళాభారతిలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతులను సందర్శించి మాట్లాడారు. ఫిబ్రవరి 11న నిర్వహించనున్న ఎన్నికలకు ఎన్నికల సిబ్బంది సమాయత్తం కావాలని కోరారు. ఎన్నికల విధులకు సంబందించి ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ శిక్షకుల చేత అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రధానంగా బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేయడం, ఫారం 23 (బాలట్ పేపర్ అకౌంట్) పి ఓ డైరీ, డిక్లరేషన్ లను పూరించడం తదితర అంశాలను పాటిస్తూ ఓటరు స్వేచ్ఛ గా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య యాదవ్, శ్రీను ,సైదిరెడ్డి, సిబ్బంది శంకర్ పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అండగా..
## కుటుంబ భరోసా పథకం

**మోతె.. ఫిబ్రవరి 5 ప్రభాత వార్త..**

రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్ల కోసం అమలు చేస్తున్న కుటుంబ భరోసా పథకం ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భద్రత కల్పిస్తుందని జిల్లా అధ్యక్షులు కూకట్ల లాలు అన్నారు. గురువారం మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మోతె మండల ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్నందున నూతన టెక్నాలజీ పై ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని సూచించారు. అనంతరం మండల అధ్యక్షుడిగా వీరబోయిన ఎలమంచి, కార్యదర్శిగా కోట్ల సంజీవరెడ్డి, కోశాధికారిగా కాంపాటి మురళీధర్, ఉపాధ్యక్షుడిగా చాట్ల మధు, సహాయ కార్యదర్శిగా ధార ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు వీరబోయిన ఎలమంచి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు, సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా టౌన్ అధ్యక్షులు కొక్కుల శేఖర్, టౌన్ కోశాధికారి శంకర్ కుటుంబ భరోసా ఇంచార్జ్ రవి, జిల్లా కోశాధికారి బండారు లాలు, వేముల కృష్ణ, నవిలే లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**మోతె ఫిబ్రవరి 5 ప్రభాతవార్త..**



నాబార్డ్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉర్లుగొండ శాఖ అధికారులు మండలము లోని అన్నారిగూడెం గ్రామం లో గురువారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎస్. శంకర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఏపీ వై (అటల్ పెన్షన్ యోజన) వంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే మహిళా సంఘాల ప్రాధాన్యత, వాటి ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల వల్ల జరుగుతున్న ఆర్థిక నష్టాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల పద్ధతులను జానపద గీతాలు, మ్యాజిక్ షోల ద్వారా వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జి. రాంబాబు, ఎండి వహీద్, గ్రామ సర్పంచ్ సుప్రజ శీను, కళాజాత బృంద సభ్యులు బి. శాంతారాం, వి. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సఫారీ యూనిఫామ్ అందజేత



**సూర్యాపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ లో పోలీసు వాహనాలు నడుపుతూ డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ నరసింహ సఫారీ యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వాహనాలను మంచి కండిషన్ లో ఉంచాలని వాహనాల నాణ్యత వచ్చేలా నిర్వహణ చేయాలని సూచించారు. పౌరులకు పోలీసు సేవలు అందించడంలో పోలీసు వారిని సంఘటన స్థలాలకు, బాధితుల వద్దకు చేర్చడంలో వాహనాలు, డ్రైవర్ సిబ్బంది కీలక విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణ సమయపాలనతో పని చేయాలని, వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు రక్షణ చర్యలు పాటించాలని కోరారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, పోలీస్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అనుకూలమైన ప్రదేశం ఎక్స్ రోడ్ అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ కార్యాలయాన్ని ఇక్కడ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ నెల 11న జరగబోయే తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలలో 15 వార్డులకు 15 వార్డు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ తెలుసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన సూచించారు తిరుమలగిరి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని అన్నారు తిరుమలగిరి మున్సిపాలిటీ అందరి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ దుంపల కృష్ణారెడ్డి మూల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

**.తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బత్తుల శ్రీనివాసులు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర్ జనార్దన్ అన్నారు గురువారం నాడు సాయిబాబా గుడిలో అభ్యర్థి మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తూ ఏడవ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భక్తుల శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు గత రెండు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల ఉచిత కరెంటు తో పాటు ఇందిరమ్మ ఇండ్లు పేదవాడికి రేషన్ కార్డు సన్నబియ్యం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భక్తుల శ్రీనివాస్ చేయి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఇప్పటికే ఈ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలకు మరమ్మత్ కోసం పనులు జరుగుతున్నాయని వీటిని త్వరలోనే పూర్తి చేస్తామని ఏడో వార్డులో మట్టిలేని రోడ్డుగా మారుస్తామని వారు అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో తిరుమలగిరి మున్సిపాలిటీ అన్ని వార్డులకు అన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు తథ్యమన్నారు గెలుపుతో పాటు మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుస్తున్నారని మీ అందరి సహకారంతో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్లు గెలుస్తారని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఏడో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. గతంలో పనిచేసిన అనుభవంతో ఈ యొక్క వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంట అమరేందర్ రెడ్డి విట్టల్ రెడ్డి లింగాల సురేష్ కందుకూరి కృష్ణమాచారి భాస్కరాచారి వత్తేపురం సుధాకర్ బోళ్ల వంశీ మిరియాల యాదగిరి సుదర్శన్ రెడ్డి హీరో నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 5 వార్డులో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వీరన్న

**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మోడెపు వీరన్న గురువారం నాడు వార్డులో ఇల్లు తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే 5 వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని ఆయన తెలిపారు గతంలో 5 వార్డ్ లో సీసీ రోడ్లు డ్రైనేజీలు చేయిస్తానని ఆయన చెప్పారు దాంతోపాటు మీ అందరికీ అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా మీ వెంటే ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుడు చారి శ్రీనివాస్ వెంకన్న రమేష్ రాజు , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా.

**నాగన్న తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీ 7వార్డు అభ్యర్థి ఎనుగుల నాగన్న కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి 7 వార్డు అభివృద్ధికి కోసం పాడువడాలని ఆయన అన్నారు. తిరుమలాయాసులో బజార్లన్నీ సిసి రోడ్ల తో పాటు అన్ని వసతులతో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ వచ్చిన రెండు సంవత్సరాల్లో ఏమీ చేయలేదని ఆయన అన్నారు నన్ను గెలిపిస్తే ఈ వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు ఆయన వెంట పల్లెట్ల పెళ్లి శోభన్ బాబు రాజమల్లు మూల వెంకటరెడ్డి నాగరాజు ఉడుగు శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆదరించి గెలిపించండి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.



**తిరుమలగిరి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి 14వ వార్డు కౌన్సిలర్ గా గురువారం నాడు అవార్డులో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే నేను మున్సిపల్ చైర్మన్ గా అవుతానని తిరుమలగిరి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు గతంలో నాకున్న అనుభవంతో తిరుమలగిరి మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తామన్నారు మీరందరూ దీవించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు అందులో భాగంగా గురువారం నాడు 14 వార్డులో ఇల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఆయన వెంట మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ తెడ్డు భాస్కర్ యాకూబ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.